Volume VII - Issue III
Mar 2024

UESI

# విద్యార్థి వెలుగు

తెలంగాణ



## ఆత్మీయ దుర్గములు

# మనం జయించాలి

**చా**లామందికి పరీక్షలంటే భయం. ప్రాముఖ్యంగా, పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులనూ ఈ భయం వెంటాడుతుంది. అలాగే, క్రైస్తవులను కూడా భయాలు, అనుమానాలు వెంటాడుతుంటాయి. ఇవన్నీ శత్రువైన సాతాను నుండి వచ్చేవే.

అయితే, ఈ భయాలను ఎలా అధిగమించాలి? సమాధానం దేవుని వాక్యంలో ఉంది. ఆయన వాగ్దానాలను మనం ధ్యానించినప్పుడు మన భయాలను ధీటుగా ఎదుర్కొనే ధైర్యం మనకు లభిస్తుంది. అలాగే, ప్రార్థనలో మన భయాల గురించి ఆయనకు తెలియజేయవచ్చు. కాబట్టి, అనుదినం క్వయిట్ టైమ్‌ని శ్రద్ధగా చేసుకోవడం ద్వారా దేవుడిచ్చే శక్తితో, పరీక్షలతో సహా సాతాను పెట్టే ఎలాంటి ఉరులు, శోధనలు, భయాలన్నైనా సలభంగా జయించగలం.

కీర్తనలు 119:9 ప్రకారం “యౌవనస్థులు దేని చేత తమ నడత శుద్ధి పరచుకొందురు?
నీ వాక్యమును బట్టి దానిని జాగ్రత్తగా చూచుకొనుట చేతనే గదా?”

మరియు “తుదకు ప్రభువు యొక్క మహాశక్తిని బట్టి ఆయనయందు బలవంతులై యుండుడి. మీరు అపవాది తంత్రములను ఎదురించుటకు శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి” ఎఫెసీ 6:10-11.

మన ప్రభువు మహాశక్తి గలవాడు. మనం ఆయన శక్తిపై ఆధారపడినప్పుడు మనం పడిపోం. మన స్వంత శక్తికి బదులు దేవుని మహాశక్తి పైన ఆధారపడినప్పుడు మనం బలవంతులమవుతాం. మనం ఆత్మీయంగా బలంగా ఉంటే, సాతాను కుతంత్రాలను, మోసాలను సులభంగా జయించగలం. దేవుడు మనలను జయించువారిగా ఉండాలని కోరుకుంటున్నాడు.

మనం పోరాడునది మానవ మాత్రులతో కాదు గాని ఆకాశమండలమందున్న దురాత్మ సమూహాలతో పోరాడుచున్నామని గుర్తించి మరింత జాగ్రత్తగా ప్రార్థనలో పోరాడుదాం.

సత్యమనే దట్టి ధరించాలి. దేవుని సాక్షులముగా అసత్యానికి స్థానం లేదు. నీతి అనే మైమరువు తొడుగుకోవాలి. మన ఆత్మీయ జీవితంలో అవినీతికి స్థానం లేదు.

విశ్వాసమనే డాలు పట్టుకొనుడి. విశ్వాసం లేకుండా దేవునికిష్టుడై యుండుట అసాధ్యమని గుర్తెరిగి, “లోకమును జయించిన విజయము మన విశ్వాసమే” నని గ్రహించి ముందుకు సాగుదాం (1 యోహాను 5:3).

ప్రార్థనపూర్వకంగా దేవుడిచ్చే సర్వాంగ కవచాన్ని ధరించుకుంటే శత్రువు పన్నాగాలను కొట్టివేసి జయవంతులం కాగలం.

- దాసరి రాజేష్,
స్టేట్ సెక్రటరీ

విద్యార్థి వెలుగు
UESI తెలంగాణ

Volume VII - Issue III, Mar 2024

A publication of the UESI Publication Trust, Telangana Branch

# విషయ సూచిక


| | |
|---|---|
| విశ్వాస జీవితంలో విజయం | 4 |
| ఆత్మీయ దుర్గములు | 7 |
| విడుదల | 10 |
| డాక్టర్ ఇసాబెల్ కెర్ | 13 |
| My Journey to North India | 16 |
| Inclusivity in Bible | 19 |
| క్రీస్తు త్యాగం మరియు పునరుత్థాన వేడుక | 20 |
| సెక్సువాలిటీ | 24 |
| Rajanna Siricilla | 27 |


## EDITORIAL BOARD

Editor and Publisher:

Mr. Dasari Rajesh, Hyderabad

Managing Editor:

Mr. K. John Bhushanam, Hyderabad

Litt.Dept.Sec.: Mr.V Rajendra Prasad, Hyderabad

**Members:**

Mrs. P. Ruth Vinay, Rangareddy

Mr. S. Simon, Hyderabad

Mrs. P. Raja Kumari, Hyderabad

## UESI-TS Account Details

Name - UESI-TS
Bank - State Bank of India
A/C No - **35233350086**
Branch - Bowrampet
IFSC code - SBIN0020437
Kindly inform the office after depositing amount Ph. 7386598974

## VV & LITERATURE Account Details

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount Ph. 8985482388

**Note:**
**This account is only for VV & Literature purchases**

## THEMES:

**April - EMOTIONS**

**May - VICTORIOUS LIVING**

## పాఠకుల స్పందన ...

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన ...** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు




## నూతన సబ్స్క్రిప్షన్ అమౌంట్ వివరాలు

**హార్డ్ + సాఫ్ట్ కాపీ (సంవత్సరానికి)**

విద్యార్థులకు - రూ. 150/-

గ్రాడ్యుయేట్లకు - రూ. 300/-

**హార్డ్ + సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)**

విద్యార్థులకు, గ్రాడ్యుయేట్లకు - రూ. 2000/-

**సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)**

ఓవర్సీస్‌కు మాత్రమే - రూ. 2000/-

**SCAN THE QR CODE TO SUBSCRIBE VIDYARTHI VELUGU MAGAZINE**




# విశ్వాస జీవితంలో విజయం

జీవితంలో విశ్వాసం చాలా ముఖ్యం. అది మనకు నిరీక్షణ, ఉద్దేశ్యం మరియు దిశను ఇస్తుంది. కానీ కొన్నిసార్లు భయం, సందేహం, అపరాధభావం మరియు ఇతర ప్రతికూల భావాలు మన విశ్వాస ప్రయాణానికి ఆటంకం కలిగిస్తాయి. ఈ రకమైన ఆత్మీయ దుర్గములు దేవుని ప్రేమ, దయను పూర్తిగా అనుభవించకుండా మనలను నిలువరిస్తాయి.

**ఆత్మీయ దుర్గములు గుర్తించడం, అధిగమించడం**

మన విశ్వాస ప్రయాణం విజయవంతంగా నడపడానికి, మనల్ని వెనక్కి నెట్టివేస్తున్నవి ఏమిటో మనం గుర్తించాలి. పైన చెప్పినట్లు, ఈ ఆత్మీయ దుర్గములు వివిధ రూపాల్లో ఉండవచ్చు. అవి దేవునితో మనకున్న సంబంధాన్ని ప్రభావితం చేయగలవు. ఈ అడ్డంకులను అధిగమించడానికి, మన జీవితంలో అవి ఏమిటో గుర్తించాలి.

**విజయమంటే...**

క్రైస్తవ్యంలో, విజయం అంటే యేసు క్రీస్తు ద్వారా పాపం మరియు ఆత్మీయ దుర్గముల వలన కలిగే చెడును అధిగమించడం. ఈ విజయం ప్రపంచం దృష్టిలో ఆయా వాటిని గెలవడం గురించి కాదు కాని విశ్వాసంతో మన వ్యక్తిగత పోరాటాలు, ఆత్మీయ దుర్గములను అధిగమించడంలో ఉందని అర్థం చేసుకోవాలి. ఎవరైతే, దేవుడు పాపం నుండి మనలను విమోచించాడని నమ్ముతారో, వారు దేవుని బోధనల ప్రకారం జీవించడానికి ప్రయత్నిస్తారు. ప్రార్థన, పశ్చాత్తాపం మరియు విధేయత ద్వారా ఆత్మీయ దుర్గాలపై విజయం సాధించాలని కోరుకుంటారు.

అయితే, రక్షణ పొందిన కొద్ది రోజుల్లో సాతాను పని ప్రారంభించినప్పుడు దేవుని నుండి దూరమవ్వాలనే ఆలోచన చాప కింద నీరులా వచ్చేస్తుంది. ఆటంకాలు, మానసిక ఒత్తిడి, క్లిష్ట పరిస్థితులు వచ్చినప్పుడు మనం తరచుగా దేవుని మరచిపోయి మనుషుల వైపు చూస్తాము. కానీ విశ్వాసంతో దేవుని వైపు చూస్తే విజయం లభిస్తుంది.

**విశ్వాసం జీవితం ఒక యుద్ధంలా**

విశ్వాస జీవితంలో ప్రతిరోజు ఆయన సారూప్యం లోకి ఎదగాలి గాని ఉన్నట్టుండి మెల్లగా మన గ్రాఫ్ కిందికి వచ్చేస్తూ ఉంటుంది. పరిచర్యలో తోటి సహోదర, సహోదరీలతో కలసి పనిచేయడం, ప్రేమించడం వారిని అర్థం చేసుకోవడం, క్షమించడం చాలా కష్టమైపోతున్న దినాలు. మన శరీరం మరియు ఆత్మ తరచుగా వేర్వేరు విషయాలను కోరుకోవడమే. అందుకనే, మన విశ్వాస ప్రయాణం యుద్ధం లాంటిది.

సగటున మానవుడు తన మెదడులో 2.5 మిలియన్ గిగా బైట్స్ ఉంచుకునే సామర్థ్యం కలవాడు. అతి పెద్ద హార్డ్ డిస్క్ 10000 గిగా బైట్స్ మాత్రమే స్టోర్ చేయగలదు. అంత గొప్ప సామర్థ్యాన్ని ఇచ్చిన సర్వజ్ఞాని అయిన దేవుని బిడ్డలంగా మన విశ్వాస జీవితంలో మనం ఎదుర్కొనే ప్రతి సమస్యలన్నీ ఆయన ముందు చాలా చిన్నవి.

మన యుద్ధాలను ఎదుర్కోవడానికి అవసరమైన సాధనాలను దేవుడు మనకు ఇచ్చాడు. విశ్వాసిగా వాటిని వాడటమే మన పని. "దేవుడిచ్చుసర్వాంగ కవచమును ధరించుకొని నడుమునకు సత్యం అనే దట్టి, నీతి అను మైమరువు, పాదములకు సమాధాన

సువార్త వలనైనా సిద్ధమనస్సు అనే జోడు తొడుగుకొని నిలువబడుట, విశ్వాసం అనే డాలు పట్టుకొని దుష్టుని అగ్ని బాణములు ఆర్పుటకు శక్తిమంతులవుదురు. రక్షణ అనే శిరస్త్రాణము, దేవుని వాక్యము అనే ఆత్మ ఖడ్గమును ధరించుకొనుడి" (ఎఫెసీ 6:13-16). ఈ కవచాన్ని ధరించడం వల్ల సవాళ్లను సమర్థవంతంగా అధిగమించి విజయం సాధించ వచ్చు.

## విశ్వాసంతో జీవిత తుఫానులను జయించాలి

మనలో కొంతమంది చాలాసార్లు ఎదుటివారితో పోల్చుకొని, చేయాల్సిన పని చేయలేరు. నావల్ల కాదు, నాకు చేత కాదు, ఇతరులకు అన్ని మంచిగా జరుగుతున్నాయి అనుకొని నిరుత్సాహపడతాం.

మరికొంతమంది కుటుంబ పరిస్థితులు సరిగా లేని కారణానా చదువు, పరిచర్య అన్నింటిని వదిలేసి ఏమీ పట్టనట్టు జీవిస్తారు. ఇంకొంతమంది నన్ను ఎవరు పట్టించుకోరు, నన్ను నన్నుగా అర్థం చేసుకోరని అన్ని ఇచ్చే, అన్నీ చేయగల దేవుని మర్చిపోయి జీవిస్తున్నారు. కుటుంబంగా ఉన్నవారు పరిచర్య, కుటుంబం, ఉద్యోగం, పిల్లలు, ఎన్నో ఆర్థిక, అనారోగ్య పరిస్థితులు, వాటన్నిటిని బ్యాలెన్స్ చేసుకోలేక విశ్వాస జీవితంలో సన్నగిల్లి పోతున్నారు.

కానీ పై కారణాలన్నింటినీ సాకుగా పెట్టుకొని దేవుడిచ్చిన దర్శనమైన విద్యార్థి పరిచర్యలో ముందుకు సాగడం వల్ల మనకు, ఎదుటివారికి ఎలాంటి ఉపయోగం ఉండదు.

మన ముందు ఎంతోమంది ఫోర్ ఫాదర్స్, స్టాఫ్, గ్రాడ్యుయేట్స్ వారు కుటుంబాలుగానే జీవిస్తూ, వారి పిల్లలను పెంచుతూ, వారి ఉద్యోగాలను నమ్మకంగా చేస్తూనే చక్కని మాదిరిని మన ముందుంచారు. గొప్ప నాయకులుగా మన ముందు నిలబడ్డారు.

"ఇంత గొప్ప సాక్షి సమూహము మేఘము వలె మనలను ఆవరించియున్నందున మనము ప్రతి భారమును, సులువుగా చిక్కుల బెట్టు ప్రతి పాపమును విడిచిపెట్టి, విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైనా యేసు వైపు చూచుచు, మన ఎదుట ఉంచబడిన పందెంలో ఓపికతో పరిగెత్తెదము.

యేసుక్రీస్తు తన ఎదుట ఉంచబడిన ఆనందం కొరకై అవమానమును సహించి నిర్లక్ష్య పెట్టి, సిలువను సహించి , సింహాసనం యొక్క కుడిపార్శ్వమున ఆసీనుడై ఉన్నాడు" (హెబ్రీ 12:1-2).

మన విశ్వాస జీవితంలో కష్టాలు, ఇబ్బందులు, ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ యదార్థంగా, పరిశుద్ధంగా ప్రభువు మాట పట్టుకొని ప్రభువు కొరకు జీవిద్దాం.

## దేవుని మీద ఆధారపడి విజయం పొందిన గొప్ప రాజు

దేవుని సహాయంతో విజయం సాధించిన విశ్వాస వీరులను ఆయన వాక్యంలో రాసి మన ముందు ఉంచాడు. చాలామంది తమ ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని తెలిసికూడా దేవునిపై ఆధారపడ్డారు. వారందరూ మనకు మాదిరి. అలాంటి వారిలో ఒకరు యూదా రాజైన యెహోషాపాతు. తన రాజ్యం మీద మూడు శక్తివంతమైన రాజ్యాలు యుద్ధానికి సిద్ధంగా ఉన్నాయని తెలిసినప్పుడు అతను దేవుని మీద ఆధారపడి విజయం పొందాడు. అందకు కారణం..

- ★యెహోషాపాతు తన తండ్రి ఆసా వలె దేవుని ఆశ్రయించుచు ఇశ్రాయేలు వారి చర్యలను వెంబడింపక ఆయన ఆజ్ఞలను అనుసరించి నడుస్తూ తన రాజ్యాన్ని పటిష్ఠం చేసుకున్నాడు.
- ★అతను దేవుని ఆశ్రయించి, దేవుని ఆజ్ఞలకు లోబడి తన ప్రజలను సరైన మార్గంలో నడిపించాడు.
- ★అతను లేవీయులు, యాజకుల ద్వారా ధర్మశాస్త్ర గ్రంథము, దేవుని వాక్య విధులను, హెచ్చరికలను గురించి తన ప్రజలకు అవగాహన కల్పించాడు.
- ★మోయాబీయులు, అమ్మోనీయులు మరియు మెయోనీయులు అతనిపై యుద్ధం ప్రకటించినప్పుడు, యెహోషాపాతు ప్రార్థనలో దేవుని వైపు తిరిగాడు. చివరికి యెహోషాపాతు విజయం సాధించాడు.

## యెహోషాపాతు ప్రార్థన, దేవుని సమాధానం

యెహోషాపాతు మానవునిగా భయపడినప్పటికీ, అతను యెహోవా యొద్ద విచారించుటకు మనస్సు నిలుపుకొని యూదా అంతటా ఉపవాస దినము ఆచరింపవలెనని చాటించాడు. యూదా వారందరూ తమ శిశువులు, భార్యలు పిల్లలతో యెహోవా సన్నిధిని నిలువబడిరి. ప్రజలందరితో కలిసి రాజుగా ఉండి కూడా ప్రార్థన చేయడం, దేవుడు పితరుల జీవితాల్లో చేసిన గొప్ప కార్యాలను గుర్తు చేసుకోవడం, ఈ "గొప్ప సైన్యంతో యుద్ధం చేయుటకు మాకు శక్తి చాలదు" ఏమి చేయుటకును మాకు తోచదు "నీవే మాకు దిక్కు" అని ప్రార్థన చేశాడు. దేవుడు అతని ప్రార్థనకు జవాబుగా, "ఈ యుద్ధము మీరు కాదు దేవుడే జరిగించును" అని ప్రవక్తయైన యహజీయేలు ద్వారా సమాధానమిచ్చాడు. దేవుని యొద్ద నుండి జవాబును పొందిన యెహోషాపాతు...

★దేవుని వాగ్దానంపై విశ్వాసంతో ప్రజలను యుద్ధ భూమికి నడిపించాడు.

★యెహోషాపాతు, అతని ప్రజలు యుద్ధ భూమిలో సాగిలపడి గొప్ప శబ్దంతో దేవుడైన యెహోవాను స్తుతించారు.

★యెహోషాపాతు రాజు యెహోవాను నమ్ముకొనుడి స్థిరపరచబడుదురు, ఆయన ప్రవక్తలను నమ్ముకొనుడి అప్పుడు మీరు కృతార్థులగుదురు అని చెప్పగానే దేవుడు ఉంచిన మాటుగాండ్ర ద్వారా శత్రువులు శత్రువులే చంపుకున్నారు.

★యెహోషాపాతు మరియు అతని ప్రజలు మూడు రోజులు వారి కొల్ల సొమ్మును దోచుకున్నారు.

★నాల్గవ రోజు, వారు బెరాకా లోయలో దేవుని స్తుతించారు.

**ముగింపు**

యెహోషాపాతు తన స్వంత సైనిక శక్తిపై ఆధారపడకుండా దేవుని మీద ఆధారపడడం, ఆయన మీద మనసు నిలుపుకోవడం, యూదా ప్రజలందరికీ ధర్మశాస్త్రమును చెప్పడం, ఉపవాస ప్రార్థన, పితరులకు చేసిన దేవుడు నా జీవితంలో చేయగలడనే విశ్వాసం, నమ్మకమే అతన్ని విజేతగా మార్చింది. యుద్ధభూమైన బెరాకా లోయ స్తుతి ప్రదేశంగా మారింది.

దేవుని మాటకు అనుగుణంగా ఆయన సూచనలను అనుసరించడం ద్వారా, యెహోషాపాతు రాజు ఆత్మీయ దుర్గం లాంటి భయము నుండి విముక్తి పొందగలిగాడు. సంపూర్ణ విజయాన్ని అనుభవించాడు. మన జీవితంలో ఎలాంటి అడ్డంకులు ఎదురైనా దేవుని శక్తిపై విశ్వాసం ఉంచేందుకు, ఆత్మీయ దుర్గములను అధిగమించుటకు తన జీవితం మనకు స్ఫూర్తినిస్తుంది.

మనం కూడా విశ్వాస జీవితంలో దేవునిపై మనసు నిలుపుకొని జీవించే అనుభవం, దేవుని వద్ద విచారణ చేయు మనస్సు, దేవుని మాట ప్రకారం చేయడానికి ఇష్టపడాలి. ఆవిధంగా ఎంతో మంది విశ్వాస వీరుల లాగా మనం కూడా ఆయన సహాయంతో ఆత్మీయ దుర్గములను పడగొట్టి విశ్వాస జీవితంలో దిన దినము జయ జీవితమును కలిగి ముందుకు సాగుదాం.

– పి.రాణి జగదీష్,
మిర్యాలగూడ.

✦✦✦✦✦✦✦✦

## A Report on the Shepherd Cell Conference

The Shepherd Cell Committee 2003–24, along with some elder members, organized a conference from February 8–10 at the State Study Centre, UESI-TS, in Jangampet.

**Conference highlights:**

• Insightful talks on financial planning post-retirement
• Guidance on maintaining relationships in family and ministry
• Post-retirement guidance
• Stress management in old age
• Addressing health issues after retirement




The conference was started with a key-note address by Bro. Amardev Prasad, a committee member and EGF of Warangal.

A total of 20 delegates attended the event. All of them reported positive experiences, both spiritually, mentally, and physically.

Thanks to God, the conference ended with a surplus. The committee and participants decided to contribute this surplus to the State Office, which was handed over to the State Secretary, UESI-TS., at the conference.

We extend our gratitude to the state secretary and office staff for their support throughout the conference.

**- G. Shanthi Kumar,**
Secretary, Shepherd Cell, UESI-TS.



# ఆత్మీయ దుర్గములు

ఎంతో కష్టపడి అంతర్జాతీయ క్రికెట్ జట్టులో స్థానం సంపాదించుకున్న ఆటగాడు ఆ స్థానాన్ని నిలబెట్టుకోవడానికి, పరుగులు సాధించడానికి ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అదేవిధంగా మారుమనస్సు పొందిన ఒక విశ్వాసి లేదా విద్యార్థి, తన విశ్వాస జీవిత ప్రయాణంలో వివిధ ఆత్మీయ అడ్డంకులను ఎదుర్కొంటూ ఎదగవలసి ఉంటుంది.

ఒక విశ్వాసి మారుమనస్సు పొందిన తొలిదినాలలో ఎంతో ఆసక్తిని కనబరుస్తూ అని కార్యకలాపాలలో చురుకుగా ఉంటాడు. అయితే, కొంతకాలం తర్వాత ఆసక్తి మందగించడం, ఆత్మీయ ఎదుగుదలలో ఎలాంటి మార్పు కనబడనట్లు మనం గమనిస్తూ ఉంటాం. కొందరు బైబిల్ స్టడీస్, సహవాసానికి, ప్రోగ్రామ్స్‌కు అటెండ్ అవుతూ ఉంటారు కాని ఎదగరు. ఈ పరిస్థితికి ప్రధాన కారణం "ఆత్మీయ అడ్డంకులే" అని చెప్పవచ్చు. ఈ ఆత్మీయ అడ్డంకులలో "ఆత్మీయ దుర్గములు" అనేవి చాలా పెద్దవి.

ఈ దుర్గములు ఆత్మీయ ఎదుగుదలకు మరియు దేవునికి దగ్గరగా జీవించకుండ అడ్డుపడతాయి. ఇవి వ్యక్తిగత జీవితంలో సానుకూల ఆలోచనలకు, ప్రవర్తనకు మరియు నమ్మకానికి సంకెళ్ళు వేస్తాయి.

**నిర్వచనం**

"ఒకరి ఆలోచనా జీవితంలో నిర్మించబడిన ఆలోచన నమూనాలు లేదా అలవాట్లు" (లేదా) "దేవుని జ్ఞానానికి మరియు ప్రణాళికకు అడ్డుపడే పాతుకుపోయిన ఆలోచనా విధానాలు లేదా అలవాట్ల"ను ఆత్మీయ దుర్గములని అంటారు.

**ఉదాహరణలు:** వ్యసనాలు, క్షమించకపోవడం, ఆందోళన, భయం, ప్రతికూల ఆలోచనలు, విగ్రహారాధన, న్యాయవాదం, లైంగిక అనైతికత, గర్వం మరియు స్వీయ నీతి.

అలాగే, లౌకికవాదం, భౌతికవాదం, సాపేక్షవాదం, తోటివారి ఒత్తిడి, సాంకేతికత మరియు పరధ్యానం, మేధోపరమైన సవాళ్లు, లైంగిక ప్రలోభాలు.

ఈ ఆత్మీయ దుర్గముల వల్ల విశ్వాసి యొక్క వ్యక్తిగత జీవితం ప్రభావితమవుతూనే ఉంది. విశ్వాసిలో అలాంటి ఆత్మీయ దుర్గములు ఉన్నాయనే విషయాన్ని సాతాను దాచడానికి ప్రయత్నిస్తూనే ఉంటాడు. అందువల్ల, విశ్వాసి తనలో ఆ లక్షణాలు ఉన్నాయని గ్రహించలేడు మరియు ఎదగలేడు.

**ఆత్మీయ దుర్గములకు మూలం**

సాధారణంగా, ఇవి ఒక విశ్వాసి, తన గతంలోని బాధాకరమైన అనుభవాల నుండి, సామాజిక ప్రభావాలు, వారసత్వంగా వచ్చిన నమ్మకాల నమూనాల నుండి పుడుతుంటాయి. వీటికి సత్యాన్ని వక్రీకరించే శక్తి మరియు దేవుని ప్రేమ, ఆయన చిత్తం నుండి వేరుచేసే శక్తి ఉంటుంది లేదా వివిధ రూపాలలో దేవుని వాగ్దానమైన సమృద్ధి జీనాన్ని పొందకుండ అడ్డుపడుతుంటాయి (యోహాను 10:10)

ఈ దుర్గములనేవి మన మనస్సులో వివిధ మార్గాలలో నిర్మించబడుతుంటాయి. ఉదాహరణకు, ఒక విశ్వాసి తన వ్యక్తిగత జీవితంలో శోధనలకు గురయ్యి వాటిని అధిగమించలేకపోతే, "నావల్ల కాదు, నేను పాపం చేయకుండ ఉండలేకపోతున్నాను, పరిశుద్ధ జీవితాన్ని జీవించలేను" అనే నిర్ణయానికి వచ్చేటట్లు సాతానుడు ఆ విశ్వాసిని ఒప్పిస్తాడు. అందుకే ఆ నిర్ణయం అతనికి ఒక దుర్గముగా మారి అతను ఆ పాపంలోనే కొనసాగడానికి కారణమవుతుంది.

అదే విధంగా ఒక విశ్వాసి సువార్త ప్రకటించేటప్పుడు ఎవ్వరు కూడా సువార్తకు సానుకూలంగా స్పందించక పోతే " ఎవరు సువార్తను వినరు, ఎవరు నమ్మరు, ఎవరు మారరు" అని సాతాను ఆ విశ్వాసిని ఒక గట్టి నిర్ణయానికి వచ్చేటట్లు ఒప్పిస్తాడు. అందువల్ల, అది కూడా తన మనస్సులో ఒక దుర్గముగా నిర్మించ బడుతుంది. తత్ఫలితంగా, విశ్వాసి లేక విద్యార్థి పరిచర్య చేయడం లేదా సువార్తను చెప్పడంలో అనాసక్తిని కనబురుస్తూ ఉంటాడు మరియు వ్యక్తిగత జీవితంలో ఎదగడు. ఎన్ని బైబిల్ స్టడీస్‌కు అటెండ్ అయినా, వర్తమానాలు విన్న మరియు సహవాసానికి వస్తూ ఉన్న అవి అతనికి అర్థం కావు.

సహజంగా, ఒక విశ్వాసి ఏదో ఒక అబద్ధాన్ని నమ్మడం వల్లనే అతను పాపం చేస్తాడు లేదా అందులో కొనసాగుతాడు. కాబట్టి, ఈ ఆత్మీయ దుర్గములను, వాక్యాన్ని బాగా చదవడం, అర్థం చేసుకోవడం వల్ల మాత్రమే జయించగలం. ఎందుకంటే, వాక్య సత్యము ద్వారా మాత్రమే మన మనస్సులో పేరుకుపోయిన అబద్ధాలను/అపనమ్మకాలను/అపోహలను/ఊహల ను అధిగమించగలం.

అందువల్ల, ప్రతి విశ్వాసి/ విద్యార్థి జీవితంలోని ప్రతిక్షణం ఏదో ఒక రకమైన మానసిక యుద్ధంలో పోరాడుతూ ఉంటాడు. ఉదాహరణకు, ఏది మంచి మరియు ఏది చెడు, ఏది ఆరోగ్యకరమైనది మరియు ఏది కాదు. ఒత్తిడి, నిరాశ, ఆందోళన, ఒంటరితనం, భయం, అసూయ వంటి ప్రతికూల భావోద్వేగాలు అంతర్గత మానసిక సంఘర్షణలు. నిజానికి, బాహ్య సంఘర్షణలన్నింటికీ మూల కారణం అవే.

మనస్సు అనేది మనిషికి దేవుడిచ్చిన గొప్ప ఆస్తి. ఎవరైతే మానసిక యుద్ధంలో ఎలా పోరాడాలో నేర్చుకుంటారో వారు సమర్థవంతంగా జీవిస్తారు. కానీ అది అంత సులభం కాదు. ఎందుకంటే, నీవు ముగ్గురు శత్రువులతో పోరాడుతున్నావు.

**1. ప్రాచీన స్వభావం**

రోమా 7:23లో పౌలు ఏమీ చెప్పాడో నీవు ఎప్పుడైన గమనించావా? చేయవద్దు అన్న దానినే చేస్తున్నావు. ఇది, నీ మనస్సులో పాత (పాప) స్వభావం మరియు మంచి ఉద్దేశ్యం మధ్య జరిగే యుద్ధం.

**2. సాతాను (ఎఫెసీ 6:12)**

సాతాను నిన్ను ఏదైన చేయమని బలవంతం చేయడు, కాని సలహా ఇస్తాడు. ఈ సలహాలు చాలా శక్తివంతమైనవిగా ఉంటాయి. వాడు నిరంతరం తప్పుడు ఆలోచనలను నీ మనస్సులో నాటుతూనే ఉంటాడు. దాని కోసం సాతాను ఇతరులను కూడా వాడుకుంటాడు లేదా టీవి, ఫోన్ ద్వారా ఒక ఆలోచన నీ మనస్సులో విసురుతాడు.

**3.లౌకిక విలువుల వ్యవస్థ (రోమా12:2)**

ఆధునిక సమాజంలో చాలా విషయాలు మనల ను తరచుగా స్వీయ క్రమశిక్షణను పాటించేలా ప్రోత్సహిస్తాయి. నిజానికి, ప్రతి అడ్వర్‌టైజ్‌మెంట్, "నీకు నచ్చినట్లు జీవించు, సంతోషించు, మేమే నీకు అన్ని చేసి పెడతాం" అని చెప్తాయి.

కానీ 1 యోహాను 2:16 ప్రకారం, "లోకములో ఉన్నదంతయు అనగా శరీరాశయు, నేత్రాశయు, జీవపుడంబమును తండ్రి వలన పుట్టినవి కావు, అని లోకసంబంధమైనవే" అని బైబిల్ చెప్తుంది.

మనకు ఇలాంటి శత్రువులు ఉన్నప్పుడు నిరుత్సాహం, నిరాశ, ఓటమితో పోరాడడంలో ఆశ్చర్యం లేదు. ఈ పోరాటాన్ని తప్పకుండ మనం ఎదుర్కోవలసి ఉంటుంది.

అయితే ఈ యుద్ధంలో ఎలా పోరాడాలి? 2 కొరింథీ 10:3-5 లో "మేము శరీరధారులమై నడుచు కొనుచున్నను శరీర ప్రకారము యుద్ధము చేయము. మా యుద్ధోపకరణములు శరీర సంబంధమైనవి కావుగాని, దేవుని యెదుట దుర్గములను (strong-holds) పడద్రోయజాలినంత బలముకలవైయున్నవి. మేము వితర్కములను, దేవుని గూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడనట్లు చెరపట్టి" అని చూస్తాం. "చెరపట్టడం" అంటే నీ ఆలోచనలను నీ ఆధీనంలోకి తెచ్చుకోవడం, వాటిని అటూ ఇటూ పోనివ్వకుండ వాక్య సత్యాలకు లోపరచడం. నీ ఆలోచనలు తప్పుడు మర్గాలను అనుసరిస్తుంటే, ఆలోచనా విధానాన్ని మార్చుకో. పరిశుద్ధాత్ముడు నీకు తప్పక సహాయం చేస్తాడు. " నీ కట్టడలను గైకొనుటకు నా హృదయమును నేను లోపరచుకొనియున్నాను. ఇది తుదవరకు నిలుచు నిత్య నిర్ణయము" (కీర్తన 119:112)

**ఆత్మీయ దుర్గములను పడగొట్టుటకు వ్యూహాలు**

**1. ప్రార్థన మరియు ఉపవాసం (మత్త 17:21)**

ఉపవాస ప్రార్థనల ద్వారా దేవుని శక్తిని వెదకడం.

**2. దేవుని వాక్యాన్ని ధ్యానించడం (హెబ్రీ 4:12)**

మనస్సును, హృదయాన్ని వాక్యసత్యాలతో నింపుట ద్వారా ఆత్మీయ దుర్గములను అధిగమించవచ్చు.

**3. సహవాసం (హెబ్రీ 10:24-25)**

తోటి విశ్వాసులతో సహవాసం చేయుట ద్వారా ఆత్మీయ జీవిత ప్రయాణంలో ప్రోత్సాహం లభిస్తుంది.

**4. దేవునిపై ఆధారపడుట మరియు నమ్ముట (కీర్త 55:22)**

పూర్ణ హృదయంతో/మనస్సుతో ఆయనను నమ్మి, ఆయనపై ఆధారపడుట వలన మాత్రమే ఆత్మీయ దుర్గములను సులభంగా అధిగమించవచ్చు.

**ముగింపు**

స్థిరమైన విశ్వాసం, దేవుని వాక్య సత్యమందు నమ్మికయుంచి వాటిని అన్వయించుకుంటూ, ప్రార్థన, సహవాసం ద్వారానే ఆత్మీయ అడ్డంకులను/దుర్గములను సులభంగా ఎదుర్కోగలం మరియు దేవుని సమృద్ధి జీవాన్ని అనుభవించగలం. క్రీస్తు ప్రేమ మరియు శక్తి నుండి మనలను ఎడబాపేది ఏదీ లేదు (రోమా 8:37-39).

**Bibliography:**


1. "Breaking SPIRITUAL STRONGHOLDS in your city" - C. Peter Wagner
2. Previous Vidhyarthi velugu magazines
3. Daily Hope with Rick Warren


– బాలాజీ, స్టాఫ్, సైనిక్‌పురి

++++++++

## మార్చి '24 పజిల్ - హోషేయ గ్రంథము (7-8 అధ్యాయాలు)

1. దేవుడు సమాజమునకు ప్రకటించిన ప్రకారము వారికి ఏమి చేతునని చెప్పున్నాడు?
2. వారి క్రియల చేత వారు ఏమై ఉన్నారు?
3. వారు కానుకలు ఇచ్చి ఎవరితో విటకాండ్రను పిలుచుకొనెను?
4. జనులు దేనిని అతిక్రమించి ఆయన ధర్మశాస్త్రమును మీరియున్నారు?
5. జనులు దేవునిని ఏమి చేసి ధాన్య మద్యములు కావలెనని జనులు గుంపులు కూడుదురు?
6. ఇశ్రాయేలుకున్న అతిశయాస్పదము అతని మీద ఏమి పలుకును?
7. ఇశ్రాయేలీయులు దేనిని విసర్జించుట ద్వారా వారి శత్రువు వారిని తరుమును?
8. ఎఫ్రాయిము పాపమునకు ఆధారం ఏమిటి?
9. దేవుడు ఇశ్రాయేలు వారికి స్వస్థత కలుగ జేయ తలంచగా ఎవరి దోషము బయలు పడుచున్నది?
10. ఏ రాజు పెట్టు భారము చేత వారు త్వరలో తగ్గిపోవుదురు?
11. ఇశ్రాయేలు వారు ఏమి చేసి తమ సృష్టికర్తను మరచియున్నారు?
12. ఎఫ్రాయిము ఎవరితో కలిసిపోయెను?
13. ఎఫ్రాయిము ఏమిలేని గువ్వయాయెను?
14. వారి అధిపతులు వేటి ద్వారా చిక్కుపడి కత్తిపాలగుదురు?
15. వారు దేవుని మీద ఏమి చెప్పుదురు?

– కె. కిరణ్ కుమార్,
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్, మహబూబ్‌నగర్



# విడుదల

నేటి సమాజంలో క్రైస్తవ విశ్వాసిగా జీవితాన్ని కొనసాగించడమనేది ఒక చాలెంజ్. నిత్యం ఏదోక విధంగా శోధనలు, మీడియా ప్రభావం, సవాళ్ల వల్ల మన ఎదుగుదలకు మరియు ఆనందానికి ఆటంకం కలిగించే ఉన్నత స్థలములను విచ్ఛిన్నం చేయలేక పోతున్నారు. వాటిని బద్దలు కొట్టడం ద్వారా మాత్రమే మనం నిజంగా అభివృద్ధి చెందగలము మరియు అర్ధవంతమైన జీవితాన్ని గడపగలము.

### 1. ఉన్నత స్థలములను కూల్చడం

పాత నిబంధన గ్రంథములో ఉన్నత స్థలములను కూల్చివేసిన వ్యక్తులను గమనించినట్లయితే మనకు అర్థమవుతుంది.

1) ఆసా అన్యదేవతల బలిపీఠములను పడగొట్టి, ఉన్నత స్థలములను పాడు చేసి ప్రతిములను పగులగొట్టి దేవతా స్తంభములను కొట్టి వెయించెను (1 దిన 14:3).

2) యెహోషాపాతు యెహోవా మార్గముల యందు నడుచుకొనుటకు అతడు తన మనస్సును ధృడపరచుకొనినవాడై ఉన్నత స్థలములను దేవతా స్తంభములను యూదాలోనుండి తీసివేసెను (2 దిన 17:6)

3) యెషీయా, అతడు చూచుచుండగా జనులు బయలు దేవతల బలిపీఠములను పడగొట్టి వాటిపైన ఉన్న సూర్యదేవతల విగ్రహములను అతని రెండవ ఆజ్ఞ చొప్పున దేవతా స్తంభములను చెక్కిన విగ్రహములను పోత విగ్రహములను తుత్తునియలుగా కొట్టి చూర్ణముచేసేను అని వ్రాయబడి ఉన్నది (1 దిన 34:4).

21వ శతాబ్దంలో ఉన్న మనం ఎదుర్కోవలసిన, అర్థం చేసుకోవలసిన, తీసివేసికోవలసిన, పడగొట్ట వలసిన ఉన్నత స్థలములను, ఒక విశ్వాసిగా గుర్తించి వాటి పరిణామలను అర్థం చేసుకోవడం ముఖ్యం. వాటిలో కొన్నింటిని చూద్దాం...

### 1. గుర్తింపు

వ్యక్తిగతంగా, కుటుంబముగా, సమాజంగా, సహవాసంలో జరిగే ప్రతి కార్యక్రమంలో మనం కోరుకునేది గుర్తింపు. ఈ విధమైన అడ్డంకి దేవుని స్థానాన్ని ఆయన మహిమను దొంగిలించడమవుతుంది.

గుర్తింపు అనేది వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రతి విశ్వాసి యొక్క సమస్య. ఇది అంటువ్యాధిలో సమానం. ఇంకా నిశితంగా పరిశీలించితే, ఒక విశ్వాసి తనను గుర్తించకపోతే, పనిచేయకపోగా సహవాసాన్ని విడిచిపెట్టే సందర్భాలు లేకపోలేదు.

పరిచర్యలో 'వ్యక్తిగత గుర్తింపు' అనేది వ్యక్తులను డ్రైవర్ సీట్‌లో కూర్చోబెట్టి పరిచర్య చేయడంలాంటిది.

అందువల్ల దేవుని ప్రేమ, దేవునితో సహవాసం, దేవుని శక్తిపై ఆధారపడే ప్రజలు కనుమరుగయ్యే పరిస్థితి నేడు సంతరించుకొన్నది.

ఒక విశ్వాసి తన వ్యక్తిగత గుర్తింపు కోసం ఏదైన చేయడానికి సిద్ధంగా ఉన్నాడని మనం గమనించవచ్చు: డబ్బు ఖర్చు చేయడం, విరాళాలు ఇవ్వడం, గిఫ్ట్ ఇవ్వడం, వేదికపై చదివించుకోవడం.

తన స్వంత గుర్తింపు కోసం ఇతర విశ్వాసులను తక్కువ చేయడానికి కూడా సాహసిస్తున్న విశ్వాసులు లేకపోలేదు."

## 2. అహం

చిన్న పిల్లలు మొదలుకొని ముసలివారి వరకు ప్రతి ఒక్కరిలో అహం అనేది ఉంటుంది. మొట్టమొదటిగా మనలో అహం ఎంతో బలంగా పని చేస్తున్నదనే విషయాన్ని గుర్తించాలి. తరువాత ఏ స్థాయిలో ఒక విశ్వాసుల జీవితాల్లో అనేక అనర్థాలకు దారి తీస్తుందనే విషయాన్ని తెలుసుకోవాలి. దాన్ని తీసివేసుకోకపోతే పర్యవసానాలను ఎదుర్కోవాల్సి వస్తుంది.

యేసు ప్రభువు ఎప్పుడు తనను తాను చూపించు కోలేదు. 'తండ్రిని' మాత్రమే చూపించాడు, తండ్రిని మాత్రమే మహిమపరిచాడు. మనం కూడా ఆయనను మాదిరిగా తీసుకోవాలి.

ఎప్పుడైతే స్వయం పనిచేస్తుందో 'నేను' అనే వ్యక్తి అందరికి కనబడాలని కోరుకుంటాడు. విశ్వాసులంగా చెప్పుకొంటున్న మనం ఎవరైన మనలను ఒక మాటంటే మన మోహం రూపురేఖలు మారిపోతాయి. స్వయాన్ని తాకితే ఒప్పుకోం.

దేవుడు మనలను ఉప్పులాగ కరిగిపోతు రుచిని ఇవ్వాలని కోరాడు. వంటకాలలో ఉప్పు కరగకపోతే రుచి అనేది తెలీదు. అయితే, మనం ఉప్పులాగా అందరికి కనబడకుండా పరిచర్యలో పాలుపొందితే చేతకాని వారమని అనుకుంటారని భావించకూడదు.

## 3. ప్రేమ

'ప్రేమ' అంటే ప్రేమించడం, 'మ' అంటే 'మర్చిపోవడం' కాదు (మత్తయి 6:24). "మీరు దేవునికిని సిరికిని దాసులుగా నుండనేరరు". మార్కు 22:30 ప్రకారం, "పూర్ణ హృదయముతోను, పూర్ణ వివేకముతోను, పూర్ణ బలముతోను (ఆయనను), పూర్ణ ఆత్మతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలె ననునది ప్రధానమైన ఆజ్ఞ." దేవుని బిడ్డగా ఉండాలంటే ప్రధానమైన ఆజ్ఞ ప్రభువును ప్రేమించడం.

ఈనాడు యువత చేతిలో ప్రేమ అనేక రకాలంగా వక్రికరించబడుతుంది. మనకు తెలియకుండానే 'ప్రేమ'ను ఇతరుల దగ్గర పొందుకోవడం, అదే మన దగ్గర నుండి ఇతరలకు ఈ ప్రేమను పంచాలనే విషయాన్ని మాత్రం చాలా తీవ్రంగా ఆలోచిస్తున్నాం.

'నన్ను ఎవరైన ప్రేమిస్తే బాగుండు' అని ప్రతి యువత కోరుకుంటారు. ఈ లోక ప్రేమలన్ని నశించిపోయేవే. దేవుని ప్రేమ మాత్రం శాశ్వతమైనది. ప్రేమ అపార్థం చేయబడుతున్న కాలంలో మనం జీవిస్తున్నాం. విశ్వాసులు సహితం 'రెండు గుఱ్ఱముల మీద స్వారి చేయడం, అది విఫలమైతే డిప్రెషన్‌కు, ఆత్మహత్య చేసుకోవడం, డ్రగ్స్‌కు బానిసలవుతున్నారు.

## 4. లైంగిక కోరికలు

"శరీరానుసారులు శరీర విషయములమీద మనసుంతురు. ఆత్మానుసారులు ఆత్మవిషయముల మీద మనసుంతురు" (రోమా 8:5).

వివాహమైన వారిలో లైంగిక కోరికలు తారా స్థాయిలో చూడవచ్చు. వివిధ మాధ్యమాల్లో వార్తలను చూస్తే, తీరని కోరికల కొరకు, క్షణిక ఆనందం కోసం తప్పు చేయడానికి వెనుకాడడం లేదు.

మనం యువత గురించి ఆలోచిస్తే, విశ్వాసులంగా, ఇయు విద్యార్థులుగా పేరు మాత్రము ఉంటే సరిపోదు. కోరికలు తీర్చుకోవడానికి మీడియా, అశ్లీల చిత్రాలు, ఫేస్‌బుక్ మొదలైన ప్రత్యామ్నాయ ఛానెల్స్‌ను యథేచ్ఛగా చూస్తూ సమయాన్ని, ధనాన్ని ఎంతో వృథా చేసుకుంటున్నారు. జీవితాన్ని సహితం లెక్కచేయకుండా అల్పకాల పాపభోగాన్ని నిర్భయంగా చేస్తూ, మీడియాలో మునిగి తేలుతు కెరీర్ మర్చిపోయి ఆటు తల్లిదండ్రులకు ఇటు వ్యక్తిగత జీవితానికి న్యాయం చేకూర్చలేని నిస్సహ స్థితిలోకి వెళ్ళడం మనం గమనించవచ్చు.

నీ, నా రహస్య జీవితం మరియు పాప జీవితం దేవుని యెదుట ఎంతో చక్కగా కనబడడం దేవుని వాక్యంలో చూస్తాం. "నీ ముఖకాంతిలో మా రహస్య పాపములు కనబడుచున్నవి" (కీర్తన 90:8).

## 5. అధికార దాహం

ఈనాడు యుఇయఎస్‌ఐలో అధికార దాహం అనే సమస్య తెరపైకి రాకుండా, ఎవరికి కనబడకుండా రహస్యంగా కొనసాగడాన్ని గమనించవచ్చు.

ఇయు, ఇజియఫ్‌లో నాకు ఏదైన పదవి ఇస్తేనే నేను పనిచేస్తాను. స్థానం కొరకు పోరాడడం, స్థానం

లేకపోతే ప్రయత్నాలు, పలుకుబడితో పొందడం. ఇది ఒక రకమైన దురాశ. మన పూర్వికులు ఇచ్చిన వారసత్వాన్ని పాడు చేయడమని అర్థం చేసుకోవాలి.

వాస్తవానికి ప్రార్థన పూర్వకంగా సిద్ధపడి నేను ఫలాన పదవికి అర్హుడినా కాదా, దేవుడు ఏమి చెప్తున్నాడు, నన్ను ఎలా గైడ్ చేస్తున్నాడనే విషయాన్ని తెలుసుకొని కొనసాగాలి. అంతేకాని, మనకున్న విద్యా ఆర్హతలు, సమాజంలో పలుకుబడి చేత హడావుడి చేసి తీసుకొని, కొనసాడమనేది దేవుని దృష్టికి సరైన క్రమం కాదని జాగ్రత్తగా గమనిస్తే మన మనసాక్షి మనకే బోధిస్తుంది.

**ముగింపు**

దేవునితో సన్నిహిత సంబంధాన్ని కొనసాగించడానికి, క్రైస్తవుడిగా ఉన్నత స్థలములను విచ్ఛిన్నం చేయడం చాలా అవసరం. అవి మన ఆత్మీయ ఎదుగుదలకు, ఆయనతో సాన్నిహిత్యానికి, తోటి విశ్వాసులతో సహవాసానికి ఆటంకం కలిగిస్తాయి. వాటిని గుర్తించి విచ్ఛిన్నం చేయడం ద్వారా, మన జీవితంలో దేవునికి మొదటి స్థానం ఇవ్వవచ్చు.

ఆత్మీయ జీవితాన్ని పాడు చేసే కొన్ని ఉన్నత స్థలములను చూశాం. వాటిని అర్థం చేసుకొని మనం తీసుకోనే నిర్ణయం ఎంటి? వాటి నుండి మనకు విడుదల నిచ్చే దేవుడు, ఎంతకాలం అదే పాపపు జీవితంలో కొనసాగుతావని హెచ్చరిస్తున్నప్పుడు నీవు, నేను సరిచేసుకొని దేవుని వెంబడించాలన్నదే ఆయన కోరిక.

– పి.నరేందర్,
సంగారెడ్డి

✦✦✦✦✦✦✦✦

## A Report on the Shepherd Cell Conference

The Shepherd Cell Committee 2003–24, along with some elder members, organized a conference from February 8–10 at the State Study Centre, UESI-TS, in Jangampet.

**Conference highlights:**

- Insightful talks on financial planning post-retirement
- Guidance on maintaining relationships in family and ministry
- Post-retirement guidance
- Stress management in old age
- Addressing health issues after retirement




The conference was started with a keynote address by Bro. Amardev Prasad, a committee member and EGF of Warangal.
A total of 20 delegates attended the event.
All of them reported positive experiences, both spiritually, mentally, and physically.
Thanks to God, the conference ended with a surplus. The committee and participants decided to contribute this surplus to the State Office, which was handed over to the State Secretary, UESI-TS., at the conference.
We extend our gratitude to the state secretary and office staff for their support throughout the conference.

- G. Shanthi Kumar,
Secretary, Shepherd Cell, UESI-TS.



# డాక్టర్ ఇసాబెల్ కెర్ (1875-1932)

## స్కాటిష్ వైద్య మిషనరీ

స్కాట్లాండ్ నుండి భారత దేశానికి వచ్చిన మెథడిస్ట్ వైద్య మిషనరీలలో డాక్టర్ ఇసాబెల్ కెర్ ఒకరు. కుష్టువ్యాధి చికిత్సలో ఆమె చేసిన మార్గదర్శక కృషి భారతదేశ చరిత్రలోనే చిరస్థాయిగా మిగిలిపోతుంది. హైదరాబాదుకు ఉత్తరాన ఉన్న నిజామాబాద్ సమీపంలోని డిచ్‌పల్లి వద్ద కుష్టు వ్యాధిగ్రస్తుల కోసం విక్టోరియా చికిత్సా ఆసుపత్రిని స్థాపించింది. ఆమె కుష్టువ్యాధి చికిత్సకు నూతన చికిత్సా పద్ధతులను అన్వేషించుటలో ఎనలేని కృషి చేసింది. డిచ్‌పల్లి వద్ద కుష్టు వ్యాధిగ్రస్తుల కోసం ఒక ప్రత్యేక గృహాన్ని తెరిచింది. ఆ దినాలలో డాక్టర్ కెర్ వద్ద చికిత్స పొందిన 2,800 మంది రోగులలో సగం మంది వరకు వ్యాధి నుండి నివారణ పొందారని అంచనా.

### బాల్యం మరియు విద్యాభ్యాసం

ఇసాబెల్ మే 30, 1875న జాన్ బెయిన్ గన్ అనే రైతు మరియు అతని భార్య మేరీ నీ గార్డెన్‌లకు అప్పటి బాన్ఫ్ షైర్‌లోని గొల్లచీలో జన్మించింది, కానీ ఇప్పుడు ఆ ప్రదేశం మోరేగా పిలువబడుచున్నది. వైద్యం పట్ల ఆమెకు గల ప్రేమను కొనసాగించడానికి ఆమె తల్లిదండ్రులు ఆమెను అబెర్డీన్ విశ్వ విద్యాలయానికి పంపగలిగారు. అక్కడ ఆమె 1903లో ఎంబిబియస్ (Bachelor of Medicine and Bachelor of Surgery) డిగ్రీలను పొందినట్లు రికార్డుల ఆధారంగా తెలుసుకోగలము. ఆమె విశ్వవిద్యాలయంలోనే వైద్య విభాగంలో మొట్టమొదటి మహిళా గ్రాడ్యుయేట్లలో ఒకరు.

### వివాహం మరియు పరచర్య ప్రారంభ దినాలు

అబెర్డీన్‌లో ఉన్నప్పుడు ఆమె జార్జ్ మెక్ గ్లాషన్ కెర్ అనే స్థానిక వ్యక్తిని కలుసుకుంది, అతను నగరంలోని మెథడిస్ట్ సొసైటీలో చేరి మిషనరీగా మారడానికి శిక్షణ పొందాడు. మాంచెస్టర్‌లోని డిడ్స్ బరీ కాలేజీలో వెస్లియన్ పరిచర్యకు అర్హత సాధించిన తరువాత, కెర్ అబెర్డీన్‌కు తిరిగి రావడానికి ముందు దక్షిణ ఆఫ్రికాలో

మిషనరీగా పని చేశాడు. వీరు 1903లో వివాహం చేసుకున్నారు మరియు ఇంగ్లాండ్‌లో కొంతకాలం పరిచర్య చేసిన తరువాత, 1907లో రెవరెండ్ కెర్‌ను వెస్లియన్ మెథడిస్ట్ మిషనరీ సొసైటీ భారతదేశంలోని అప్పటి హైదరాబాద్ సంస్థానం మరియు ఇప్పటి తెలంగాణ రాష్ట్రంలో నిజామాబాదుకు పంపడంతో వారి మిషనరీ జీవితం ప్రారంభమైంది.

మొదట రెవరెండ్ కెర్ ఒక పారిశ్రామిక పాఠశాల ను పర్యవేక్షించగా, ఇసాబెల్ స్థానిక ఆసుపత్రులలో వైద్యురాలిగా పనిచేశారు. కుష్టువ్యాధి బారిన పడి ఎటువంటి సహాయం, ఉపశమనం లేకుండా ఒక వర్గం ప్రజలు బలైపోతున్నారని, ఆ వ్యాధి బాధితులకు సాధ్యమైనంత వరకు చికిత్స అందించాలని వారు నిశ్చయించుకున్నారు.

### లెప్రసీ మిషన్ ప్రారంభం

నిజామాబాద్‌కు చెందిన నర్సాగౌడ్ అనే వ్యక్తి కుష్టువ్యాధి ఆసుపత్రికి రూ.10 వేల విరాళం అందజేశారు. 1913లో నిజామాబాదు నుండి హైదరాబాదు నగరానికి రైలు మార్గాన పది మైళ్ళ దూరంలో ఉన్న డిచ్‌పల్లి అనే గ్రామం వద్ద 60 ఎకరాల భూమిని హైదరాబాద్ నిజాం నుండి బహుమతిగా కెర్ దంపతులు అందుకున్నారు. నర్సాగౌడ్ మరియు ఇతరులు అందించిన నిధులతో 1915 ఏప్రిల్ 18న ఆసుపత్రిని ప్రారంభించారు.

ఈ ఆసుపత్రి అప్పటి అవసరాలకు అనుగుణంగా ఎంతో వేగంగా విస్తరించింది, మరియు 1921 నాటికి ఇది 120 భవనాలను కలిగి ఉంది. 1923లో హైదరాబాదు ఆర్థిక మంత్రి ఎ.హైదరీ (తరువాత సర్ అక్బర్ హైదరీ) మరిన్ని కొత్త భవనాలను ప్రారంభించినప్పుడు మరిన్ని భవనాలు జోడించ బడ్డాయి. 1910 నుండి 1944 వరకు నిర్వహణ ఖర్చులను లండన్‌లోని 7 బ్లూమ్స్ బరీ స్క్వేర్ (1965 నుండి లెప్రసీ మిషన్ అని పిలువబడింది) సబ్సిడీగా ఇచ్చింది.

1920లో ఇసాబెల్ కెర్ చౌల్మూగ్రా (chaulmoogra) చెట్టు యొక్క నూనెను ఉపయోగించి చికిత్సను చేయడం, కలకత్తాలోని ఎర్నెస్ట్ మూర్ (Ernest Muir) నుండి నేర్చుకుంది. చౌల్మూగ్రా ఇంజెక్షన్ రోగికి బాధాకరం. ఆమె చికిత్స కొరకు భారతీయ వైద్య సంబంధిత హైడ్నోకార్పస్ (Hydnocarpus) మొక్కను ఉపయోగించింది, ఇది నీలగిరి కొండలలో సింకోనాతో పాటు సాగు చేయబడింది.

డిచ్‌పల్లి వద్ద రోగుల కొరత లేదు, కానీ చాలా సందర్భాల్లో వారు చికిత్సకు త్వరగా రారు. రెవరెండ్ జి.ఎం.కెర్ ప్రారంభ దశలో, వ్యాధి అంటువ్యాధిగా ఉన్నప్పుడు మరియు చికిత్స అత్యంత ప్రభావవంతంగా ఉన్నప్పుడు, రోగులు తమ లక్షణాలను ఎలా దాచుకుంటారో వివరించేవారు. వ్యాధి ముదిరిన తరువాత మాత్రమే వారు చికిత్స కోసం వచ్చేవారు.

భారతదేశం నలుమూలల నుంచి డిచ్‌పల్లికి కుష్టు వ్యాధిగ్రస్తులు వచ్చేవారు. రోగుల రెండు రకాలుగా ఉండేవారు: మొదటిది ఎటువంటి వైకల్యాలు లేకుండా ఆత్మవిశ్వాసం కలిగిన వ్యక్తులు. రెండవది, రోగులు వారి శరీరాలను గోకుతూ బాధపరచుకునేవారు.

డిచ్‌పల్లి యొక్క సూత్రం విశ్వాసం మరియు పని. కాబట్టి, రోగులందరూ తోటపని మరియు వారి స్వంత బట్టలను నేయడంతో సహా రోజుకు మూడు గంటల శారీరక శ్రమ చేస్తారు. వారు నూనెలతో సహా వైద్య చికిత్స పొందుతారు. క్రీడలను కూడా ప్రోత్సహిస్తారు.

### కెర్ దంపతుల అవిరామ కృషి

కుష్టువ్యాధి యొక్క ప్రారంభ దశలలో చికిత్స పొందడానికి ప్రజలను ప్రోత్సహించడానికి, కెర్ దంపతులు 1928లో హైదరాబాద్‌లో ఒక అవుట్ పేషెంట్ క్లినిక్‌ను ప్రారంభించారు. ఈసారి అమీనా, లేడీ హైదరీ శంకుస్థాపన చేశారు. ఈ సమయానికి ఇసాబెల్ కెర్ మరణించింది. బహుశా తన పనితో అలసిపోయిన ఇసాబెల్ కెర్ 1932 జనవరి 12న 57 సంవత్సరాల వయస్సులో అకస్మాత్తుగా మరణించింది. రెవరెండ్ జార్జ్ మెక్గాషన్ కెర్ ఆమె మరణానంతరం, 1938లో స్కాట్లాండ్ మిషన్‌కు పదవీ విరమణ చేసే వరకు ఆసుపత్రిని కొనసాగించి 1950లో మరణించారు. తాను మరణించడానికి ముందు, రెవ్ కెర్ వారి ఉమ్మడి రచనలను ఎడిన్‌బర్గ్ విశ్వవిద్యాలయానికి విరాళంగా ఇచ్చారు.

ఆమె తన జీవితంలో చివరి 25 సంవత్సరాల ను భారతదేశంలో అనారోగ్యంతో ఉన్నవారికి, ముఖ్యంగా కుష్టు వ్యాధిగ్రస్తులకు చికిత్స చేయడానికి అంకితం చేశారు మరియు వందలాది, వేలాది మంది ప్రాణాలను కాపాడారని భావిస్తారు.

ఇసాబెల్ కెర్‌ను "నిరాడంబరంగా, సిగ్గుగా మరియు నిర్లిప్తంగా మరియు ఎంతో ముభావంగా ఉండే వ్యక్తిగా" అభివర్ణిస్తారు. అందువలన ఆమె యొక్క ఛాయాచిత్రాలు కూడా ఎక్కువగా లభించలేదు.

ఒక మెథడిస్ట్‌గా, ఇసాబెల్ కెర్ నిస్సందేహంగా

మెథడిస్ట్ సంఘ స్థాపకుడైన జాన్ వెస్లీ యొక్క మాటలతో ప్రేరణ పొందారు:" మీకు చేతనైన వారందరికీ వీలైనంత వరకు చేతనైనంత మంచి చెయ్యండి. మీరు చేయగలిగిన అన్ని విధాలుగా, మీకు సాధ్యమైన అన్ని విధాలుగా, అన్ని చోట్లా మరి యు అన్ని సమయాల్లో చేయగలరు..."

కెర్ దంపతులు ఎంతో అంకితభావంతో ఆసుపత్రి స్థాపన మరియు అభివృద్ధికై కృషి చేశారు. ఇసాబెల్ కెర్ సేవలకు గుర్తింపుగా 1923లో కైసర్-ఇ-హింద్ గోల్డ్ మెడల్ లభించింది.

బ్రిటీష్ జర్నల్ ఆఫ్ నర్సింగ్ నుండి ఆమె సంస్మరణ పత్రంలో ఈ క్రింది విధంగా ఉంది: "భారతదేశంలో కుష్టువ్యాధి చికిత్సలో అగ్రగామి అధికారులలో ఒకరైన డాక్టర్ ఇసాబెల్ కెర్, నిజామాబాద్ సమీపంలోని మెథడిస్ట్ లెపర్ హోమ్ మరియు ఆసుపత్రిలో మరణించారు. ఇందులో ఆమె గత 12 సంవత్సరాలుగా మెడికల్ సూపరింటెండెంట్‌గా భాద్యతలు నిర్వహించారు. ఆమె వైద్య నైపుణ్యం మరియు కుష్టురోగుల కోసం అంకితభావం, నిరాడంబరత మరియు సహజసిద్ధమైన ఆకర్షణ కలిగిన స్త్రీగా భారతదేశంతోపాటు స్వదేశంలో కూడా ఆమె అసంఖ్యాకమైన స్నేహితులను సంపాదించింది."

**కుష్టువ్యాధి**

హాన్సెన్ వ్యాధి అని కూడా పిలువబడే కుష్టువ్యాధి వేలాది సంవత్సరాలుగా మానవ జాతికి శాపంగా ఉంది. ఈ పేరు రెండు గ్రీకు పదాల నుండి వచ్చింది, ఇవి కలిసి పొలుసుల చర్మం ఉన్న మనిషిని సూచిస్తాయి - తీవ్రమైన చర్మ గాయాలు కుష్టువ్యాధి యొక్క సాధారణ లక్షణం.

వ్యాధి సంకేతాలను చూపించే పురాతన మానవ అవశేషాలు క్రీస్తుపూర్వం 2000 నుండి ఉన్నాయి, కాని నార్వేజియన్ వైద్యుడు గెరార్డ్ హెన్రిక్ ఆర్మార్ హాన్సెన్ (1841-1912) ఈ వ్యాధికి కారణాన్ని మైకోబాక్టీరియం లెప్రే అనే బ్యాక్టీరియాగా గుర్తించాడు.

**ముగింపు**

గత నాలుగు సహస్రాబ్దాలుగా ఈ వ్యాధి కారణంగా ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది మరణించారు మరియు ఇది 20వ శతాబ్దంలో మాత్రమే నిర్మూలం చేయబడింది. ఈ వ్యాధిచే అత్యంత ప్రభావితమైన దేశాలలో ఒకటిగా భారతదేశం ఉంది మరియు శతాబ్దాలుగా కుల వ్యవస్థ కలిగి ఉండి కుష్టు వ్యాధిగ్రస్తులను కూడా అట్టడుగున ఉన్నవారిగా "అంటరానివారు"గా ప్రకటించి సమాజంలో బహిష్కరించారు. కుష్టు వ్యాధిగ్రస్తులను పూర్తిగా దూరం చేసిన ఈ సమాజంలోనే ఇసాబెల్, ఆమె భర్త రెవరెండ్ జార్జ్ మెక్ గ్లాషన్ కెర్ దేవుని దర్శనంతో మరియు క్రీస్తు ప్రేమతో మిషనరీలుగా వచ్చి మన దేశంలో వారు చేసిన పరిచర్య ఎంతో శ్లాఘనీయమైనది.

**(పై వ్యాసం ఇంటర్నెట్ వనురుల నుండి సేకరించబడినది)**

**- రూత్ వినయ్,**
ప్రగతినగర్, హైదరాబాద్

++++++++

# Collective Nouns

ENGLISH

**Collective nouns** are words for groups of people, animals or things.

These are nouns for groups of people:

| | |
|---|---|
| an audience | a gang |
| a band | a group |
| a choir | a team |

Many **collective nouns** can be used with a singular or plural verb.

For example:

My family **was** happy to see me.

or

My family **were** happy to see me.

But the following collective nouns always take a plural verb:

cattle    people    the police

Here are more collective nouns that are used for groups of people, animals or things.

| | |
|---|---|
| a class of pupils | a deck of cards |
| a fleet of ships | a gaggle of geese |
| a gang of robbers | a herd of cattle |
| a litter of cubs | a pod of whales |

Farmer John had several different kinds of animals on his farm. Write the correct collective noun for each group of his animals.

Farmer John had:

a _______ of geese
a _______ of sheep
a _______ of cattle

MISSIONS



# UTTAR PRADESH INDIA

# My Journey to North India

**What made you go to UP?**

It was His call and command that made me respond, obey, and go to North India. God called me to North India during my graduation 2nd year; I got it confirmed through my quiet time (Acts 26:16–18). Immediately after finishing my graduation, I went on a SVP as a student. My only commitment is to work for the Lord in any northern states of India. The life of William Carey and his commitment always threw a challenge for me. In spite of many family struggles and failures, William Carey stood by his commitment.

In a similar way, during my graduation, I lost my father and my younger brother-in-law. During my post-graduation, I lost my elder brother and grandma. Anyway, after my B.Tech in 2009, for the first time, I went to Uttarakhand. I stayed there for three years and worked in various places. With the help of God, I cleared my Gate exam with my own preparation in 2012. I have joined NIT Durgapur, West Bengal, for my M.Tech. After completing my post-graduation in 2014, I went back to Uttarakhand because it was a well-known place for me to search for jobs in North India. I tried a lot, but there were no openings. Then, a brother informed me about a vacancy at Modinagar SRM College. I prayed and went to the interview. On that day, my quiet time was 1 Samuel 16th chapter, "David chosen to be king" among all his seven brothers. When I got selected, that same brother told me that before your selection, there were seven members who left this

position in a short span of time. This is great evidence that God wanted me to stay in Ghaziabad.

**Explain your pioneering efforts**

I always feel that doing ministry is my minimum responsibility, and I must do it. When I came for the first time on August 28th, 2014, to Modinagar SRM College, there was already a small church youth group that used to gather for Bible study once a week. Due to some issues, the Bible study was closed down in a few days later. Then I started praying for colleges that were surrounding my room.

For six months, I found no student contact. Then I prayed for Ghaziabad, which has many colleges. I was encouraged and confirmed by my quiet time. David confirmed before going for war on the Philistines (2 Samuel 5:19). Then I got the thought that if I stay in Ghaziabad, I can look after both Modinagar and Ghaziabad. I came to know that a small group in the Hindon Air Force at Ghaziabad used to gather, but there were no graduates there to help them. When I met them, they told me a few things before Bro. Rohan left Ghaziabad. I took Bible study for three months for them. Unfortunately, all were final-year students, and they passed out. Initially, we started the EGF meeting at our home, and after that, we shifted it according to our monthly plan.

One day, Bro Jankin, staff from Delhi and I went to Modinagar to take Sunday worship for North East students at Divya Jyothi College. After the worship, I gathered some of the students' contact numbers. On September 17, 2015, with the help of graduates we could conduct a one-day gospel retreat. There were 20 students from Divya Jyothi College in Modinagar and Subharthi University in Meerut. All of them accepted the Lord as their personal savior. From that day on, I used to go every Sunday to take Bible study in their hostel rooms. When Bro. Ebby told me about the DT camp in Greater Noida, almost all the students who attended the gospel retreat came to DTC.

After that, with the help of our staff, I got a contact from Saraswati Medical College in Hapur. We have conducted pre-Christmas programs in SRM, Divya Jyothi Subharthi, Saraswati, and Rajnagar Extension. It has been a double work for me to take Bible study on the same day at different places.

Bro. Ravi accompanied me for some time, but I used to travel by bike all alone, taking maximum time to meet students at different places. Sometimes, it becomes mid-night by the time I reach my home. We have planned a separate DT camp from August 29th to September 1st, 2018 for Modinagar, Hapur, Ghaziabad, and Meerut. This was the first DT camp, and we faced many problems. It's a big story to explain.

**Explain your involvement in the region and state.**

I always wanted to work within my surroundings because I am not a capable person to work at a higher

level. There was also fear inside of me, because I am accountable if it is from God's side. Bro. Ebby encouraged and helped me become an UP SPEC and UP TMC member for Andhra and Telangana states. I was in a great confusion when I was asked to be the Agra regional coordinator because I was already in charge of two districts i.e. Ghaziabad and Hapur. God also helped me to work as a regional secretary.

**What about your involvement in the college where you worked?**

I have not totally succeeded in starting a Bible study on SRM campus. I shared the gospel with many students personally. I tried to gather a small group, but I couldn't make it possible. One evening, I invited an M.Tech student (Teja) to have dinner with me in my room. After that, I shared gospel with him personally. On that night itself, he confessed his sins and accepted the Lord Jesus Christ. He was a brilliant student-topper at the university. He was involved and shared his testimony at the Greater Noida DTC. Now he has a job, is married, and settled in Chennai. And each year, we used to celebrate the departmental pre-Christmas program.

**How did you manage ministry, job and family?**

I am not perfect to answer these three big things. As a family, we are growing in the grace of God. In my job, I do not take unnecessary leaves. I use those leaves when they are necessary for ministry. My wife Achsah is a good believer, but she had no good exposure to the north Indian ministry. So, all this year, I could help her better understand the ministry. She is very helpful and a great support to me.

**Share any memorable experiences in UP**

Yeah! I have had many memorable experiences in UP. I want to share two unforgettable things. (i) One day, a student (Lone) from Modinagar EU, who attended DTC at Greater Noida, went to meet his friend in Rajasthan. There he met with a bike accident. While he was riding, suddenly an ox hit him with its horns, and he died. He was the one with whom I had the privilege of sharing the gospel and leading him to the Lord. When Bro. Ebby and I were discussing about this incident, he said, "Shanthi, maybe for this reason God placed you here."

(ii) When we were having a DTC at Meerut, we needed around Rs.20,000 to close the camp. On that evening, two unknown persons came to the camp site and put some money in my hands. They explained that your church member told us to give you money for camp expenses.

**What are your future plans that we can pray for?**

Presently, I am perusing my PhD from NIT Manipur. Pray for my research collaboration work with DMRL, Hyderabad. Also, pray for my family that we may grow mutually in the Lord so that we may serve Him in a better way.

**- M. Shanthi Raju,**
**At present he is graduate of L. B. Nagar**



# INCLUSIVITY IN BIBLE

## A Testament to Inclusivity: Old and New

God's demonstration of inclusivity resonates throughout the scriptures. Stories of Rahab's rescue and Ruth's redemption in the Old Testament and Matthew's mention of four women in Jesus' genealogy - Tamar, Bathsheba, Rahab, and Ruth - in the New Testament are prime examples. Even the announcement of Jesus' birth was made not to the powerful or rich but to humble shepherds, further establishing the theme of inclusivity.

## Jesus: The Epitome of Inclusivity

- Jesus was radically inclusive, healing the ignored or rejected, like the blind, the lame, the mentally ill, and lepers.
- Jesus chose people as disciples who were so diverse, comprising Simon from the Zealots and Matthew the tax collector. They would have struggled to be in the same room together under normal circumstances.
- Despite societal norms, Jesus acknowledged His Messiah title to a Samaritan woman of questionable reputation first, who then spread the news in her community (John 4:25–42).
- At His resurrection, Jesus chose to appear first to Mary Magdalene and asked her to carry the joyful news to the disciples (John 20:17–18).

## The Church and Inclusivity: One Body, One Spirit

The church, as Paul says, is "one body" (1 Cor. 8:11). Since Christ died for all, each member is important, reminding us that there's no room for discrimination or exclusion in the body of believers.

## Our Call to Inclusivity

Inclusion is a fundamental aspect of our faith. As disciples, we're called to embrace all people, showing the same love and acceptance that we've received from our Lord. Striving for an environment where everyone feels valued and belongs is the embodiment of inclusivity.

Do you find yourself struggling to be generous towards people who are different from you? Think about how you can be more open to connection with others, and more closely follow Jesus' example of radical inclusivity.

**- Dr. P. Alpha V. S. Kumari**
**Visiting Faculty,**
**National Institute of Technology,**
**Warangal**
**(Lady graduate member,**
**T.S.E.G.F. Working Committee)**



# క్రీస్తు త్యాగం మరియు పునరుత్థాన వేడుక

ప్రస్తుత దినాల్లో జరిగిన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు, మన దేశంలోని ప్రతి పౌరుని మీద రెండు రకాలుగా ప్రభావం చూపుతున్నాయి, ఒకవైపు అద్భుతమైన భవిష్యత్తు కోసం ఎదురుచూస్తున్న కోట్లాది మంది ప్రజలు, మరోవైపు దేశంలో సంభవిస్తున్న అర్థిక సంక్షోభం, మతోన్మాద దాడులు, కుల వివక్ష, ఆర్థిక సమస్య, అన్యాయం, కోట్లాది మంది ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ఈ సమస్యలకు ఎవరు పరిష్కారం చూపుతారు? ఎలా చూపుతారనేది పెద్ద సమస్య. అయితే, క్రీస్తు సిల ువ త్యాగం మరియు పునరుత్థాన శక్తి, మానవులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యలన్నింటికి ఏకైక పరి ష్కారం లేదా నిరీక్షణ. అద్భుతమైన భవిష్యత్తుకు, సంపూర్ణ న్యాయానికి ఏకైక సాధనం. ప్రశ్నార్థకమైన జీవితంలో ఉత్సాహమును నింపుతాయి.

**1. పవిత్ర రోజుల వెనుక ఉన్న నిజమైన అర్థం, వాటి ప్రభావం**

లెంట్ అనేది లాటిన్ Quadragesima అనే పదం నుండి వచ్చింది. అంటే నలభైయవ అని అర్థం. ఇది భస్మ బుధవారం నుండి ఈస్టర్ వరకు గల 40 రోజుల కాలం, దీన్ని మండలిక కాలంలో శ్రమల కాలం లేక 'లెంట్ డేస్' అని అంటారు. ఇది క్రైస్తవులకు పశ్చాత్తాపానికి సిద్ధమయ్యేకాలం. ఇది మొదటి శాతాబ్దం వరకు 'లెంట్' ను గుడ్ ఫ్రైడే నుండి ఈస్టర్ వరకు జరుపుగొనేవారు కాని క్రీస్తు శకం 325లో మొదటి కౌన్సిల్ ఆఫ్ నైసియా నందు 40 రోజులుగా నిర్ణయించడం జరిగింది.

ఈ 40 రోజులు వివిధ సంఘాలలోని క్రైస్తవులు 'లెంట్'ను పురస్కరించుకొని దేవుని సిలువ శ్రమల ను ఆయన త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ దేవునికి దగ్గరవుతూ, వారిలోని చెడును విసర్జించుకుంటూ సరిచేసుకొని పశ్చాత్తాపం పొంది, హృదయాన్ని దేవునికి సమర్పించుకొని వాక్యం ద్వారా సరిచేయబడి మార్పుచెందిన జీవితంతో కృతజ్ఞత కలిగి జీవించడమే దీని ప్రత్యేకత. యేసు అపవాది చేత శోధింపబడుటకు ఆత్మ వలన అరణ్యమునకు కొనిపోబడినప్పుడు ఆయన 40 దినములు ఉపవాసం ఉన్నాడు. అదేవిధంగా ఇశ్రాయేలు ప్రజలు యూదా దేశమందు 40 సం॥ శ్రమల కాలమునకు గుర్తుగా "లెంట్" ను 40 రోజులు నిర్ణయించారు. ఆది 3:19 ప్రకారం, ఈ లెంట్ మొదటి రోజు భస్మ బుధవారం. మానవుని మట్టి నుండి తయారు చేశాడు. తిరిగి మట్టికి అప్పగించిన దానికి సూచనగా అనగా మానవుడు చేసిన పాపానికి శిక్షగా దేవునికి మానవునికి మధ్య

అగాధాన్ని పూడ్చడానికి దేవుడు మానవునిగా జన్మించి సిలువ శ్రమలు పొంది, మరణించి తిరిగి జన్మించుట వల్ల సమస్తం మానవ ప్రాయాశ్చిత్తబలిగా ఆయన ఒకేసారి అర్పించుట ద్వారా ప్రజలకు ఒక గొప్ప శుభ నిరీక్షణ కల్గింది. దీనికి చారిత్రక ఆధారం ఆయన ఖాళీ సమాధే. ప్రపంచ మానవాళికి సజీవ సాక్ష్యం.

## 2. సిలువ వేయడం

క్రాస్ లేదా మ్రాను ఇది లాటిన్ పదం. 1969 జూలై 21న నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ చంద్రమండలం పై మొట్ట మొదట అడుగు పెట్టిన వ్యక్తి. ఆయనను ఈ భూమి మీదకి వచ్చిన తర్వాత ఇంటర్వ్యూ చేసిన వ్యక్తి, "నీవు గొప్ప వ్యక్తివి" అన్నప్పుడు ఆయన "నేను కాదు ఈ సృష్టిని కలుగజేసిన సృష్టికర్త అయిన దేవాది దేవుడు ఆకాశం విడిచి ఈ భూమి మీదికి రావడం గొప్పతనం" అని చెప్పినాడు. ఆయన ఈ భూమి మీదికి రాకముందే 750 సం॥రాల క్రితం యెషయా గ్రంథంలో ఆయన పుట్టుక, సిలువ మరణం, పునరుత్థానం గూర్చి వ్రాయబడింది (యెషయా 53:1-12).

సిలువ మరణం చరిత్రలో జరిగిన క్రూరమైన శిక్ష. ఇది పార్శియన్ల నుండి వచ్చిన ఒక రకమైన శిక్ష. దీన్ని రోమా అధికారులు అడాప్ట్ చేసుకొని ఏ నేరం చేయని యేసుక్రీస్తుకు సిలువ వేశారు. ఇది ఆ రోజుల్లో ఘోరమైన నేరం చేసిన వారికి వారి దేశంలో కాకుండా సరిహద్దున భూమిలో వేసేవారు. రోమా పౌరసత్వం ఉన్నవారికి వేసేవారు కాదు. పాపం చేసిన వ్యక్తి భుమిని తాకడం నేరం. అందుకే క్రాస్ పై వ్రేలాడి అక్కడే వివిధ పక్షులకు ఆహారమయ్యే ఘోరమైన మరణం చెందాలని నిర్ణయించిన ఒక శిక్ష. క్రీస్తు పూర్వం 1509 సం॥లో దర్యావేషు కాలంలో బబులోను సామ్రాజ్యంలో ఎంతో మంది నేరస్తులను సిలువ మరణమునకు అప్పగించారు. నీ, నా పాపమునకు ప్రాయశ్చిత్తంగా ఆయన సిలువ మరణం పొందాడు.

పస్కా ఆచరించిన తర్వాత తన శిష్యులతో యోరుషలేముకు సమీపంలో ఓలీవల కొండ దిగువన ఉన్న గెత్సెమనే తోటలో ఎంతో వేదనతో ప్రార్థించాడు (లూకా 22:37). ఆయన అక్రమకారులలో ఒకడుగా ఎంచబడెను. తండ్రీ, యీ గిన్నె నా యొద్దనుండి నీ చిత్తమైతే తొలగించుము; అయినను నా ఇష్టముకాదు నీ చిత్తమే సిద్ధించును గాక అని ప్రార్థించెను (లూకా 22:43). ఆయన ప్రార్థించినప్పుడు చెమట రక్తబిందువుగా ఆయెను. దీన్ని వైద్యభాషలో హెమాటిడ్రేసిస్ అంటారని డా.అలెగ్జాండెర్ మెతెరిల్ అన్నాడు. పరిశుద్ధుడైన దేవుడు, తండ్రిని తాత్కాతకంగా వీడి పాపిగా చేయబడ్డాడు (యెషయా 53:35). అతడు తృణీకారింపబడినవాడై ఆయన పొందిన దెబ్బల చేత మనకు స్వస్థత కలుగుచున్నది. పొంతి పిలాతు తీర్పు ద్వారా ఒకటి తక్కువ నలభై కొరడా దెబ్బలు తిని వీపంతా దున్నబడినట్లయింది (మార్కు 15:1-15).

మోషే ధర్మశాస్త్రము మీరుతున్నాడని, తాను రాజునని ప్రజలు కైసరుకు పన్ను కట్టవద్దని, కొన్ని నేరములు మోపి గొల్గతా నుండి కపాల స్థలమనబడిన పుర్రె వంటి ఆకారం గల స్థలము భూమికి 30 అడుగుల ఎత్తు, యెరూషలేము బయట సిలువను (నిలువ కర్ర మరియు అడ్డ కర్ర) పెటూబులమ్ అని అంటారు. భూమిని అందలి సృష్టి అంతటిని సృష్టించిన సృష్టికర్త శరీరం భూమికి తగిలితే భూమి ఎక్కడ అపవిత్రమౌతుందో అని సిలువపై మేకులు కొట్టి ఎర్రటి ఎండలో వ్రేలాడదీసి సిలువపై INRI అనే విలాసము వ్రాయించి పెట్టి యూదుల రాజు (యోహాను 19:19). క్రీస్తు సిలువ మరణం దేవునితో సమాధానమైనది. దేవునికి, మనిషికి వంతెనగా మారింది, పాపానికి శాపానికి పరలోక మార్గమైంది. ఆయన ప్రేమను మన యెడల కనికరించాడు.


## 3.పునరుత్థానం

ఈస్టర్ ఆదివారం విజయోత్సవ అధ్యాయానం క్రైస్తవ్యానికి తలమానిక. ఆయన సమాధి నుండి లేవకపోతే క్రైస్తవ్యానికి ఈ భూమి మీద స్థానం లేదు. ఆది మానవుడైన ఆదాము వల్ల పాపం ఈ భూమి మీద సంక్రమించింది. ఆజ్ఞాతిక్రమమే పాపం. నేను నీకాజ్ఞాపించిన వృక్షఫలములు తింటివి (ఆదికాండము 3:17). ఆవిధంగా పాపం చేసిన మానవుని రక్షించుటకు యేసుక్రీస్తు మన యతిక్రమ క్రియలను బట్టి అతడు గాయపరచబడెను (యెషయా 53:5). ఈ భూమి మీద సమస్త మానవుల్ని పట్టి పీడిస్తున్నా మరణాన్ని, మరణం యొక్క స్థితిగతుల ను మార్చివేశాడు మరణం జయించుట ద్వారా (లూకా 24:5,6). వీరు సజీవుడైనవారిని మీరెందుకు మృతులలో వెదుకుతున్నారు అని లూకా గ్రంథములో వ్రాయబడియుంది. ఆయన మరణమునకు ముందు తన శిష్యులతో చెప్పియున్నాడు. అది నేరవేర్చాడు. (లూకా 1:4,5) తన కుమారుని ద్వారా, ప్రవక్తల ద్వారా

ముందు వాగ్దానమును, యేసుక్రీస్తు శరీరమును, మృతులలో నుండి పునరుత్థానుడైనందున, పౌలు ఫిలిప్పీ 3:10 బట్టి ఆయన పునరుత్థానబలమును బట్టి అదే విధంగా పౌలు సాక్షి జీవితాన్ని బట్టి, సమాధి ముందర ఉండిన రాయి దొరలింపబడియుండుట చూసి (లూకా 24:2), ఈ క్రైస్తవ్యానికి సజీవ సాక్ష్యంగా ఖాళీ సమాధి మరియు ఆయన లేపబడుట, రోమా ప్రభుత్వ ముద్ర చేరిపి వేయబడింది. కావున, రక్షణ పొందని అనేకమంది విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్ న్యాయ తీర్పులోకి రాకుండునట్లు, ఆయన యందు విశ్వాసముంచి నిత్యరాజ్యానికి వారసులగునట్లు ఆయన మరణ పునరుత్థానాలను ప్రకటించుటకు ప్రయసపడుదాం. నిరీక్షణ లేని ఈ ప్రజలకు పునరుత్థాన శక్తి ద్వారా నిరీక్షణ కలిగించుదాం.

### 4. గుడ్ ఫ్రైడే మరియు ఈస్టర్ ఎలా నిరీక్షణను కలిగిస్తాయి

క్రైస్తవ విశ్వాసంలో గుడ్‌ఫ్రైడే చాలా ప్రాముఖ్య మైంది. క్రీస్తు త్యాగం సిలువ మరణం. క్రైస్తవ విశ్వాసుల జీవితాలపై ప్రగాఢమైన ప్రభావాన్ని ప్రతిబింబించేటట్టు వంటి శుభదినం. ఈ లోకంలోని పాపం లేదా పాపం వల్ల వచ్చిన మరణాన్ని కొట్టివేయుటకు నీ, నా కొరకు ఆయన పొందిన సిల ువ మరణం, ఆయన త్యాగం యొక్క పరమార్థమే గుడ్ ఫ్రైడే. మానవ అనుభవంలో భాగమైన బాధలకు, అన్యాయమునకు, మన చుట్టూ ఉన్న చీకటి మధ్యలో ఆశను కనుగొనడం సాధ్యం కాదు. అయితే, క్రీస్తు యేసు చీకటి పారద్రోలుట వల్ల ఆ చీకటి సమయాలలో కూడా నిరీక్షణను సజీవంగా ఉంచుటకు, మనం ఈ లోకంలో అనిశ్చితంగా ఉన్నప్పుడు మనల్ని యేసుక్రీస్తు పిల్లలుగా విశ్వాసంలో జీవింప జేస్తూ ఆయన సిలువపై పల్కిన మొదటి మాట "తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుము" అని ప్రార్థించాడు (లూకా 23:34). క్రీస్తుకు సాదృశ్యముగా అర్పింపబడిన కొన్ని బలులు (ఆది 3:21), పశువులు వధింపబడుట, అబ్రాహాము ఇస్సాకుని బలి అర్పించుటకు ఇష్టపడుట. (ఆది 22:1-13). పస్కా బలి (నిర్గమ 12-1-8) అనగా ఆ రక్తమును చూసి మరణదూత వారిని నశింపపోకుండా దాటి పోవడం. అదే విధంగా పాత నిబంధకాలంలో (లేవి 3:6, 5:10) జంతువులు దోషం లేనివి, మచ్చిలేనివిగా ఉండాలి. అదే క్రీస్తు ఏ పాపం లేని వానిగా తన స్వరక్తముతో ఒక్కసారి పరిశుద్ధ రక్తం కార్చుట వల్ల. ధర్మశాస్త్రములోని అర్పించబడిన బలులకు ప్రతిగా యేసుక్రీస్తు అర్పించుట వల్ల సర్వమానవాళి పాపపరిహార్థ బలిగా, ప్రాయశ్చిత బలిగా అర్పించుట చేత సర్వ ప్రజలకు మరణ శిక్ష తప్పించబడింది ఆయన యందు విశ్వాసించు ప్రజలందరికి. యేసుక్రీస్తు మరణం వల్ల నీ దోషం కొట్టివేయబడింది అని ఈ లోకంలోని ప్రజలందరికి ప్రకటించి ఒక గొప్ప నిరీక్షణను కలిగించుదాం.



### 5. త్యాగం మరియు పునరుత్థానం అనే అంశాలు వ్యక్తిగతంగా ఆత్మీయ అభివృద్ధికి ఎలా వృద్ధి కల్గిస్తాయి

యూదులు సూచక క్రియలను చేయుమని అడుగుచున్నారు, గ్రీసుదేశస్థులు జ్ఞానమును వెదుకుచున్నారు. అయితే, మేము సిలువ వేయబడిన క్రీస్తును ప్రకటించుచున్నాము (1 కొరింథీ 1:22,23). క్రీస్తు సిలువ మరణం యూదులకు ఒక హేయమైన. అమోదయోగ్యము కాని ఒక సంఘటన. రోమా ప్రభుత్వం నుండి దాస్యము నుండి విడిపించుటకు వచ్చే ఒక శక్తివంతమైన నాయకుడే మెస్సయ్య అని యూదులు భావించేవారు. మ్రాను మీద వ్రేలాడువాడు శాపగ్రస్తుడన్న లేఖన అర్థాన్ని వారు పుర్తిగా గ్రహించలేకపోయారు. ఎందుకంటే, యూదుల దృష్టిలో సిలువ మరణం చేతగానితనానికి, అపజయానికి అవమానానికి గుర్తుగా ఉండేది. కాని గ్రీకులు హాస్యా స్పదమైన, అహేతుకమైన ఈ సిల ువ మరణాన్ని హేతువాద పద్ధతిలో వెదికేవారు. దేవుడు మానవ రూపంలో వచ్చి ఘోరమైన సిలువ మరణాన్ని పొంది, లోకాన్ని ఎలా జయించగలడు లేదా రక్షింపగలడు? అన్నది వారి అనుమానం. క్రీస్తు మరణం వారికి ఒక మూర్ఖత్వముగా తెలివితక్కువ తనంగా కనిపించింది. క్రీస్తు సిలువ వారి మేధస్సుకు, జ్ఞానానికి సరితూగలేదు.

యేసు క్రీస్తుకు తన మరణం ఒక కేంద్ర బిందువుగా ఉన్నది ఆ మరణ పునరుత్థానము గూర్చి తన పరిచర్య ప్రారంభము నుండి స్పష్టంగా చెప్పుతూ వచ్చాడు (మార్కు 8:31.9:31, 10:32-34, యోహాను 12:23,24). సిలువ మరణములో ఉన్న ఒంటరితనం, అవమానం, శ్రమ. వేదనంతా యేసు క్రీస్తుకు తెలుసు. అయినా సరే, ఆయన తన తండ్రి చిత్తానికి సమర్పించుకొన్నాడు. క్రీస్తు సిలువ దేవుని శక్తి అని, దేవుని జ్ఞానమని పౌలు తెలియ జేసిన (1 కొరింథీ 1:24) పాపమును పరిష్కరించి పావులను దేవుని దగ్గరకు నడిపించే శక్తి సిలువకు ఉన్నది. వ్యక్తులను మార్పు నొందిన జీవితాలలోనికి నడిపించే శక్తి సిలువ త్యాగానికి ఉంది. నిద్రపోతున్న మనసాక్షిని సిలువ మేల్కొలుపుతుంది. రాయి లాంటి హృదయాన్ని కరిగిస్తుంది. మలినమైన హృదయాన్ని శుద్ధి చేస్తుంది. బంధకాలలోని హృదయాన్ని విడిపిస్తుంది.

క్రీస్తు మరణమును దేవుడు పాపానికి సంపూర్ణ బలి అర్పణగా అంగీకరించాడని, ఆయన పునరుత్థానము నిరూపించింది. ఆయన సిలువ మరణం సంపూర్ణ బలి అర్పణ కాబట్టి మరణం నుండి విమోచించబడ్డాం. మరణం ఆయన్ను బంధించలేక పోయింది. క్రైస్తవ విశ్వాసమునకు పునాది క్రీస్తు పునరుత్థానమే. ఆయన పునరుత్థానమే ఒక చారిత్రక సత్యము. క్రీస్తు పునరుత్థానం యూదుల, గ్రీకుల, రోమన్‌ల నోళ్ళను మూయించింది. వాళ్ళనే కాదు మానవులు కల్పించిన ఈ లోక సంబంధమైన ఆచారలను కట్టుబాట్లను వెర్రి వాటిని చేసింది సిలువ మరణం లేదా పునరుత్థానం. అంతే కాకుండా, క్రీస్తు నందు విశ్వసించిన మనందరికి మూడు ప్రాముఖ్యమైన ప్రయోజనాలను కలిగించింది.

**1)నీతిగా, పాపరహితులుగా చేయబడ్డాం:** నీతి మంతుడు ఒక్కడు లేడు. ధర్మశాస్త్రాన్ని పాటించుట వల్ల నీతిమంతులు కాలేరు. కాని ఆయన యందు విశ్వసించిన మనం నీతిమంతులమైనాం.

**2)పరిశుద్ధులుగా చేయబడుతున్నాం:** ఆయన యందు విశ్వసించుట ద్వారా నీతిమంతులుగా చేయబడడమే కాకుండా ఆయన ఉద్దేశాలు, ప్రణాళికల నెరవేర్పు కొరకు పరిశుద్ధపరచబడుతున్నాం.

**3)విమోచన కలిగింది:** ఆయన మన పాపములకు వెల చెల్లించి పాప బానిసత్వం మరియు దాని పర్యవసానాలనుండి విడిపించాడు. ఆయన త్యాగం ద్వారా, మనకు విమోచనం మరియు కొత్త జీవితం ఇవ్వబడింది.

కాబట్టి, ఈ లోకంలో రక్షణ పొందని విద్యార్థులకు గ్రాడ్యుయేట్స్‌కు, ఆయన విమోచన కార్యాన్ని తెలియజేస్తూ ఆయనకు సాక్షిగా జీవించుదాం.

**– ఆర్. వినయ్, టీచర్,**
**వర్కింగ్ కమిటీ మెంబర్, వెస్ట్ తెలంగాణ**

++++++++

## మాయదారి మొబైల్ (ఫోన్)

మా అందరికీ నీవు వరమో-శాపమో తెలియకున్నది
నీవు ఉంటే ఒక తంట-లేకుంటే మరో తంట
యాప్ వెంట యాప్ ని కంటూనే ఉన్నావు
పసి గుడ్డును మొదలుకొని పండు ముసలి వరకు
అందరిని నీ వెంట ఈడ్చుకెళ్తున్నావు

నేత్రాశకు నిలయాలు నీలోని అశ్లీల వీడియోలు
వ్యభిచారపు కన్నులను తృప్తి పరచగల
ఊరేడినీటి బుగ్గలాంటి వీడియోలు ఎన్నో
మోహపు చూపు ద్వారా వ్యభిచారపు క్రియల
శాపానికి సదుపాయాలు ఎన్నో


నాకు లైకులు ఎన్ని,షేర్లు ఎన్ని,
కామెంట్లు ఎన్ని, అని వెతికే జీవపు డంబపు తాలూకా
సదుపాయాలు ఎన్నో
పెక్కుమంది వీక్షించెడి వీడియోల ద్వారా
డబ్బు సంపాదన కొరకు
సదుపాయాలు ఎన్నో

నేత్రాశ శరీరాశ జీవపు డంబములను
కలిపి వండి వడ్డించుచున్నావు.
ఓ మొబైలా ఈ విషయంలో నీకు సాటి ఎవరు
నిన్ను మర్చిపోయి బయటకు వస్తే
గుండె ఆగినంత పని అయిపోద్ది

సుతిమెత్తని నీ స్క్రీన్‌ని తాకగానే
అదో చెప్పలేని మధురానుభూతి
సుడిగాలిలో చిక్కిన చిత్తు పేపరులా నీలోనే
తిరుగుతుంటే తెలియదాయే సమయం ఎంతో
సోమరి పొలములో పెరిగిపోయే ముండ్ల చెట్లు

మాట వరసకు నిన్ను చూసి మరచిపోయిన
పనులు ఎన్నో మాడిపోయిన గిన్నెలేన్నో
మంచి చెడులు తెలిపే మోడ్రన్ చెట్టులాంటివి నీవు
నీలోని మంచిని
మేము మితముగా వాడినచో బ్రతికినట్టే
లేనిచో చావడం కాయం.

– సిహెచ్. ప్రభాకర్ రావు,
స్టాఫ్, ప్రగతినగర్



# సెక్సువాలిటీ

శాంసన్ ఐ.ఐ.టి పుణెలో బి.టెక్ జాయిన్ అయ్యాడు. నలుగురు అబ్బాయిలు, ముగ్గురు అమ్మాయిలు ఉన్న పుణె ఐసిఇయూ కమిటీలో "కమ్యూనికేషన్ అండ్ బైబిల్ స్టడీస్ ఇన్‌చార్జ్" మెంబర్‌గా ఉన్నాడు. ఒకరోజు క్లాస్ అంతా పిక్నిక్ వెళ్లారు. అక్కడ ఒక గ్రూప్ డిస్కషన్... "ప్లీజ్ షేర్ యువర్ ఒపీనియన్...Are you against (or) for Homosexuality". శాంసన్ చాలా ఆసక్తితో వింటున్నాడు. ఒక్క శాంసన్ తప్ప అందరూ 'హోమోసెక్సువాలిటీ'ని సమర్థించారు. మరోసారి, వాళ్ళ చర్చ్ స్పెషల్ యూత్ మీటింగ్‌కి వెళ్ళాడు. Q & A session లో ఒక అమ్మాయి "దేవుడు ప్రేమ కదా? ప్రేమించమన్నాడు కదా? అబ్బాయి, అమ్మాయి మాత్రమే కాదు... అమ్మాయి లిద్దరూ అయిన సరే... లైక్ చేస్కుంటే తప్పేముంది... ఆఫ్టర్ ఆల్... బైబిల్ సేస్ గాడ్ ఇస్ లవ్" అని అడిగింది.

కమ్యూనికేషన్ అండ్ బైబిల్ స్టడీస్ ఇన్‌చార్జ్" మెంబర్‌గా తను ఇతర కమిటీ మెంబర్స్‌తో తరచుగా చాట్, కాల్స్ చేసేవాడు. బైబిల్ స్టడీస్, మీటింగ్స్ తరువాత, బయట కలిసి స్నాక్స్ తినటం అలవాటుగా ఉండేది. మరోరోజు... ఒక క్లాస్‌మేట్ అమ్మాయి "Now a days...Are you trying for a companion" అని అడిగింది. బయటకు అంతా బాగానే ఉంది కానీ... ఈ మధ్య శాంసన్ ఒంటరిగా ఉన్నప్పుడు... చాలా కలతచెందుతున్నాడు.

తనలో శోధనలు... "నేను ఈ లైంగిక కోరికలు జయించలేను!! బహుశా ఎవరు జయించ లేరనుకుంటా... దేవుడే ఇవి నాకు పెట్టాడు కదా? పాపం చేసినా దేవుడు క్షమిస్తాడు కదా? మొదలగు ప్రశ్నలు...

శాంసన్ కోసం ప్రార్థిస్తూ, తనని జాగ్రత్తగా గమనించే వాళ్ళ సీనియర్ అడ్వయిజర్ విక్టర్... ఒకరోజు తనతో ఈ సంభాషణ స్టార్ట్ చేశాడు....

**విక్టర్:** "డియర్ సామ్, నిన్ను స్ట్రెయిట్‌గా ఒక విషయం అడగాలనుకుంటున్నాను... ఏమి అనుకోవద్దు... లైంగిక కోరికల విషయంలో నీ థాట్ లైఫ్ ఎలా ఉంది?

**శామ్:** అన్న, ఫ్రాంక్‌గా చెప్పాలంటే... బాగోలేదు. నాకు చాలా శోధనలు వస్తున్నాయి. చాలా సందేహాలు ఉన్నాయి.

**విక్టర్:** శోధనలు సహజమే... అంటే నా ఉద్దేశ్యం... వాటి గురించి ఏమి పట్టించుకోవాల్సిన అవసరం లేదు" అని కాదు... సరే! నీ సందేహాలేంటి?

**శామ్:** "దేవుడు నాకు లైంగిక కోరికలు, సామర్థ్యం ఇవ్వకుంటే బాగుండేదేమో. ఎందుకంటే వాటి వల్లే నేను పాపంలో పడిపోతున్నాననిపిస్తుంది".

**విక్టర్:** నో... సామ్. దేవుడు ఆదాము, హవ్వలను సృషించినప్పుడే... వారిని లైంగిక కోరికలు /సామర్థ్యం కలిగినవారిగా సృష్టించాడు. కొందరు తప్పుగా భావిస్తున్నట్టు, ఇవి పాపం ద్వారా లోకంలో ప్రవేశించలేదు. వాస్తవానికి అవి మంచివి. వాటిని బట్టి దేవునికి కృతజ్ఞతలు తెలియచేయాలి.

**శామ్:** కానీ అన్న... వాటి వల్లే శోధనలు వస్తున్నాయి గదా?

**విక్టర్:** దేవుడు లైంగికత్వాన్ని మన క్షేమం/మంచి/ నిష్కల్మషమైన ఆనందం కోసం అనుగ్రహించాడు. ఇది ఎంతో మంచి విషయం కాబట్టే, దీనిని ఘోరంగా పాడు చేయటానికి లేక దుర్వినియోగం చేయడానికి సాతాను, ఈ లోక వ్యవస్థ, మనలో ఉన్న పాప శరీర స్వభావం శక్తివంతంగా పని చేస్తుంటాయి. అయితే దేవుడు, సహవాసం మరి

యు పరిశుద్ధాత్మ ద్వారా మనకు సహాయం చేస్తాడు. శోధనలు రావటం తప్పు కాదు. పైగా అది సహజం. మనం శోధనలు జయించడానికి దేవుడు వాక్య సత్యాలు తెలియచేసాడు. వాటిని నమ్మి, ధ్యానించి, హృదయంలో నిలుపుకుంటే శోధనలు జయించవచ్చు.

**శామ్:** అవును! అన్నా... నా వాక్యధ్యానం తగ్గినప్పుడే ... నేను బలహీనంగా అవుతున్నాను.

**విక్టర్:** అవును! లైంగికత్వానికి సంబంధించి స్పష్టమైన సత్యాలు/ఆజ్ఞలను మన మనసులో నిలుపుకోవాలి. వాటి సారాంశం

1) జారత్వం, వ్యభిచారం అనే పదాలు బైబిల్‌లో చాలా సార్లు పునరావృతమయ్యాయి. అవి పాపం అని, అనగా అవి చేయకూడదని, వాటి ద్వారా దేవుని ఉగ్రత వస్తుందని, అవి చేయటం మూర్ఖత్వమని యేసు ప్రభువు సువార్తల్లో, పత్రికలల్లో, పాత నిబంధనలో, దృష్టాంతాలలో కూడా స్పష్టంగా ఉన్నాయి.
2) స్వలింగ సంపర్కం, లెస్బియినసిమ్... ఇవి వక్ర ప్రవర్తన...
3) వివాహమైన భార్యభర్తలు మధ్య మాత్రమే లైంగిక సంబంధం కలిగియుండాలి.

**శామ్:** ఇవి నాకు తెలుసన్నా... కానీ, నా చుట్టూ ఉన్న లోకం భయంకరంగా ఉంది. బహుశా మా తరంలో ఉన్నట్టు గతంలో లేదేమో!

**విక్టర్:** అవును! మన చుట్టూ ఉన్న లోకం భయంకరమే. కానీ దేవుడు మనకు వాక్యం ద్వారా బోధిస్తున్నాడు, హెచ్చరిస్తున్నాడు... పరిశుద్ధంగా జీవించటానికి ప్రోత్సహిస్తున్నాడు... వాక్యం ద్వారా ఆయన స్వరాన్ని విని... ఎట్టి పరిస్థితుల్లో... లైంగిక పాపం చేయకూడదనే ఒప్పుదల కలగాలి.

సొదొమ గొమొఱ్ఱా వృత్తాంతం, కొరింథీ పత్రిక ధ్యానిస్తే, ఆ కాలంలో కూడా విచ్చలవిడి లైంగిక పాపాలు, విపరీత పోకడలు ఉన్నాయని అర్థమవుతుంది. పరిస్థితులు ఎంత భయంకరంగా ఉన్న, దేవుడి సహాయం మనకు అంతకంటే ఎక్కువగా ఉంటుంది కదా... అందుకే కదా! దేవుడు మనల్ని పిలిచాడు....

**శామ్:** ఒప్పుకుంటా అన్నా... ఒక విషయం చెప్పు. నువ్వు నా ఏజ్‌లో ఉన్నప్పుడు, వీటిని ఏ విధంగా డీల్ చేశావు?

**విక్టర్:** నేను అంత మంచి, ఫర్ఫెక్ట్ అని చెప్పట్లేదు... కానీ ప్రభువు కృపని బట్టి నేను సెక్సువల్ పాపంలో పడలేదు. అందుకు ప్రధాన కారణం... ఒక మీటింగ్ లో “You are in the WORLD..But Not of the WORLD” అనే వర్తమానం ద్వారా దేవుడు మాట్లాడాడు. ఆ మీటింగ్‌లో “మీరు విశ్వాసిని మాత్రమే వివాహం చేసుకోవాలని, వివాహం అయ్యేంత వరకు లైంగిక పరిశుద్ధత నిలుపుకోవాలని తీర్మానం చేసుకోమన్నప్పుడు... నేను తీర్మానం చేసుకున్నాను. ఎన్నో శోధనలు వచ్చాయి, దేవుడు నాకు సహాయం చేశాడు.

**శామ్:** అన్నా, మా క్లాస్‌లో socialising కాకపోతే... చాలా విచిత్రంగా చూస్తారు. అలాగే, మన కమిటీ మెంబర్స్ దగ్గర కూడా “ఎక్కువగా మాట్లాడకపోతే, చాట్ రిప్లై చేయకపోతే... క్లోజ్‌గా మూవ్ కాకపోతే ... ఏమైనా అనుకుంటారేమో?

**విక్టర్:** అపోజిట్ సెక్స్‌తో హెల్తీ సంబంధాలు ఉండాలి. ముఖ్యంగా వారిని గౌరవించాలి. అందువల్ల స్పష్టమైన హద్దులు కూడా ఉండాలి. గుర్తు పెట్టుకోవటానికి...

**PRAY** అనే acronym చెబుతాను...

**PREVENT:** కొన్ని శోధనలు నీ దగ్గరకు రాకుండా నువ్వే జాగ్రత్త పడాలి... ఆపోజిట్ సెక్స్ వ్యక్తితో ఎక్కువుగా మాట్లాడటం, క్లోజ్ మూవ్‌మెంట్స్ అవాయిడ్ చేయాలి. ఆపోజిట్ మాగ్నెటిక్ పోల్స్‌ను దగ్గరగా పెట్టి ఆకర్షించుకున్నాయంటే ఎట్లా? అది మూర్ఖత్వమే కదా?

**RESIST/RUN:** శోధన పరిస్థితులు ఎదురైనప్పుడు యోసేపు వలె తెలివిగా రెసిస్ట్ చేయాలి. అక్కడ నుండి పరుగెత్తాలి.

**ACCOUNTABILITY:** నీ మెంటర్ లేదా సీనియర్‌కి నీ విషయాలు, శోధనలు షేర్ చేయాలి. మొహ మాటపడకూడదు.

**YEARN:** పవిత్రత కోసం, దైవభక్తిగల వ్యక్తులతో సహవాసం కోసం ఆరాటపడాలి. ఆయన రాజ్యాన్ని వెదకాలి. యేసుక్రీస్తు సిలువలో ప్రదర్శించబడిన దేవుని ప్రేమను ధ్యానించాలి.

**శామ్:** థ్యాంకూ అన్న

**విక్టర్:** యూ ఆర్ మోస్ట్ వెల్‌కం. ప్రార్థన చేసుకొని భోజనం చేద్దాం. దేవుడు నిన్ను బలపరచి కాపాడతాడని విశ్వసిస్తున్నాను.

– కృష్ణమాచార్యులు, హైదరాబాద్

# My Journey with UESI

"Blessed are the people whose God is the Lord" (Ps 144:18), which is true in my life. I was born and raised in East Godavari District, Kakinada. Since my childhood, I was eager to know more about the Lord and would attend prayers regularly.

## The association with UESI started

During my college days at P.R. Government College in Kakinada from 1973–76, I had the opportunity to attend Bible studies led by a lecturer named Mr. Prasad John and a Baptist missionary named Mrs. Rickets.

Though I was not aware of UESI, I used to attend retreats and Bible studies. The registration fee for a one-day retreat in those days was Rs. 2. It was during one of these Bible studies that I accepted Christ in December 1975. I have tasted the love and affection shown by graduates during that period.

## Joining the Fellowship

From 1977–80, I was part of a larger fellowship in Vizag during my PG studies at Andhra University, where I met elders like Bro. JSA Julius, Bro. Ramya Raj, and Bro. Siraj. My experiences with UESI were truly amazing, and I was drawn towards ministry by their humility and love for God. For me, it appeared like a different world altogether. UESI staff used to stay with us in our rooms, eat with us, and sleep on the bare floor with us. I have picked up the intricacies of Bible studies and tasted wonderful fellowship. What distinguishes UESI from others lies in its core values.

Though I have not been in the core decision-making group since the beginning, I have been instrumental in encouraging students for His kingdom. I could say in a few words the amount of joy, discernment, and spiritual nourishment that have been added to my life. It gives me immense pleasure whenever I meet students and graduates. I, along with my children, own the ministry.

## Focus on People

In a nutshell, I can say that UESI moulded me into a useful vessel to be used in His vineyard. On the physical front, it helped me reach top positions in secular jobs. Praise be to the Lord.

My advice to the younger generation is to focus on people rather than programs. Making relationships is more important than just achieving goals. It's important to lead a simple life and regularly review the core values. This helps us stay true to the right path set by our forefathers. Even though many organizations have come and gone, the Lord has been keeping UESI alive for decades as a living organ and will keep it alive till He comes and sees that the flame passes on.

- K.Satyanarayana,
Senior Graduate, Kompally

## విజ్ఞప్తి

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు రక్షకుడు, ప్రభువునైన యేసుక్రీస్తు నామములో శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ క్రింది విషయాలు గమనించాలని కోరుతున్నాము.

1. అడ్రస్ మారినా, మ్యాగజైన్ రాకపోయినా, నూతన సబ్ స్క్రిప్షన్, రెన్యువల్ కొరకు ఆఫీస్ స్టాఫ్ బ్రదర్ డి. సాయి కుమార్ (79933 97630) ను సంప్రదించగలరు.
2. విద్యార్థి వెలుగు పోస్టల్ అవాంతరాలు లేకుండునట్లు, అందరూ చదివి ఆత్మీయ మేలు పొందేటట్లు భారంగా ప్రార్థించండి, ప్రోత్సహించండి.

– విద్యార్థి వెలుగు ఎడిటోరియల్ బోర్డ్

# RAJANNA SIRICILLA

## General Information

**Students:** 30,300

**Colleges:** 65 (Junior colleges: 38, Degree colleges: 14, P.G Colleges: 2, B.Ed. colleges: 3, Polytechnic colleges: 2, Engineering Colleges: 1, Medical colleges: 1, Other colleges: 4)

**EU Students:** (1+1), **Families:**4, **Single Men:**3

## A brief introduction to Rajanna Siricilla

Siricilla, a name derived from 'Sirishalla,' which translates to 'centre of wealth,' is a textile town. It's renowned for its wealth of power looms, textile processing, and dying units.

Also, the district is home to Vemulawada, a revered pilgrimage center, known as 'Dhakshin Kaasi.' Here, idol worship is at its peak, with a Sanskrit college and 'vedapatashaalas' in major villages to train temple priests.

## Challenges

- Significant media influence among students
- Concentration of educational institutions in the Siricilla-Agraharam-Vemulawada area (educational hub), yet no graduate presence
- Drug and alcohol addiction among ninth and tenth graders
- Superstition beliefs among some students



## Praising Points

- Introduction of online EGF and BBS for JNTU girls
- Conducted pre-Christmas programs
- Graduate presence in nearby areas like siricilla, Vemulawada, Musthabad, Yellareddygudem and Rudrangi

## Prayer Points

- The need for visionary graduate families in the educational hub
- Continuation of online EGF and BBS
- Outreach to unreached places and colleges in the district
- God may send His co-workers to this district for His cause.

**- Rajender,**
**District Incharge**

\+ + + + + + + + +

## ఫిబ్రవరి'24 పజిల్ - హెూషేయ గ్రంథము (4-6 అధ్యాయాలు)

1. ప్రలాపించుచున్నది
2. ప్రవక్త
3. ఘనత
4. పాపమును
5. తృప్తి
6. చేతికఱ్ఱ
7. మిస్పా
8. వ్యభిచారం
9. దోషములో
10. ఎఫ్రాయిము
11. వత్సపురుగు
12. అష్షూరీయులను
13. బ్రతికించును
14. కనికరము
15. ఆదాము

విజేత: సి.స్పెనెల్ పాల్, కోటి జోన్



# పరిశుద్ధ గ్రంథములో స్త్రీ మూర్తుల పాత్ర

దేవుని సృష్టిలో ఆది స్త్రీ అయిన హవ్వ సకల జనులకు తల్లివైతివి. సైతాను పన్నాగంలో మోసపోయి అందరికీ వారసత్వ జన్మ పాపమునకు కారకురాలివి, బలహీనురాలివి.

భర్త మాటకు జవదాటక, పరిస్థితులు తారుమారైనా విశ్వాసముతో రాకుమారిలాగా జీవించిన శారా, విశ్వాసులకు తల్లివైతివి.

కుటుంబ బాధ్యతలను తన చేతుల్లోకి తీసుకొని చిన్న కుమారునికి కుటిల మైన సలహా ఇచ్చి అన్నదమ్ముల మధ్య వైరము కలుగజేసిన రిబ్కా.

తెలివైన చురుకైన, యుక్తిగల సమర్థతగల నాయకురాలు, దేవుని నమ్మకత్వాన్ని గుర్తు చేసుకుంటూ విజయ గానాలు చేస్తూ, అనేక మంది స్త్రీలను ప్రోత్సహించిన ధైర్యశాలి మిరియాం.

ఇశ్రాయేలు గూఢాచారులను తమ ఇంట్లో చేర్చుకొని చాక చక్యంగా వారిని కాపాడింది. విశ్వాసముతో తమ కుటుంబ సభ్యులను రక్షించుకొని విశ్వాస వీరుల జాబితాలో చేర్చబడిన వేశ్య యైన రాహాబు.

ఇశ్రాయేలు ప్రజలు, దుర్మార్గపు రాజు యొక్క కఠినమైన పాలనలో ఉన్నప్పుడు, చక్కగా న్యాయం తీర్చి ఆ శత్రువువైన రాజును సంహరించి, దేశంలో శాంతిని నెలకొల్పిన, ధైర్యశాలి, యుద్ధ శూరురాలైన ఏకైక స్త్రీ న్యాయాధిపతి, ప్రవక్తి దేబోరా.

నిస్సహాయురాలైన నయోమి అత్తతో, నీదేవుడే నా దేవుడు అని మొండి విశ్వాసంతో వెంబడించి, లోకరక్షకుడైన యేసుక్రీస్తు రాకకు స్వాగతం పలికిన ప్రేమగల తల్లి రూతు.

పట్టుదల, విశ్వాసంతో దేవునికి ప్రార్థించి, గర్భఫలం పొందిన వినయము గల స్త్రీ హన్నా. దేవుని పరిచర్య పట్ల సమర్పణ గలిగిన నమ్మకస్తురాలు.

పరుల గురించి ఆలోచిస్తూ, దాతృత్వమును బహుగా ఇష్టపడిన సృజనాత్మక, ఆలోచనలు గల స్త్రీ షునేమీయురాలు.

విశ్వాసానికి ఉన్నతమైన బహుమానాన్ని దేవుడు అను గ్రహిస్తాడని దృఢముగా నమ్మిన స్త్రీ సారెపతు విధవరాలు.

ప్రాణాలకు తెగించి తన ప్రజల్ని కాపాడిన ధైర్య సాహసము గల రాణి ఎస్తేరు. క్రీస్తు మొదటి రాకకు బాట వేసిన ఘనురాలు.

దేవుని స్వరం విని విధేయత చూపి అవమానము లెక్కచేయక లోకరక్షకునికి తల్లియైన సహనశీలి మరియ.

దీనత్వం, గుణవంతురాలు, నీతి మంతురాలు, అతిథి మర్యాదలకు ప్రాముఖ్యత ఇచ్చిన యాజకురాలైన ఎలీసబెతు.

రేయింబగళ్లు సేవ చేస్తూ భగ్న హృదయంతో, పట్టుదలతో ప్రార్థించిన, ప్రార్థన పరురాలు ప్రవక్తి అన్న.

యేసుప్రభువే లోక రక్షకుడని, అనుభవపూర్వకముగా తెలుసుకొని, ధైర్యంగా తన గ్రామంలో సువార్తను ప్రకటించిన సామాన్యురాలైన సమరయ స్త్రీ.

విధవరాళ్లను, అనాథల్ని తన బలాన్ని, నిపుణతను, వెచ్చించి నిజమైన ప్రేమను చూపించిన క్రీస్తు మనసు గల స్త్రీ దొర్కా.

దేవునికి ప్రథమ స్థానాన్ని ఇచ్చి, చక్కని పరిచర్య చేసిన వ్యాపారస్తురాలు లూదియ.

దేవుని సువార్త పరిచర్యకు తన గృహమును తెరిచి, సేవకులతో జత పని వారిగా పని చేసిన నిజమైన సేవకురాలు ప్రిస్కిల్ల.

*(దేవుని పరిచర్యలో వాడబడుతున్న మహిళామణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.)*

– కె.బర్నాబాస్, మంచిర్యాల



# Dealing with Temptation

**1.What is temptation, according to the Bible?**

Temptation in the Bible is when someone is enticed or drawn towards sin or wrongdoing, going against what God wants.

**2.An example of temptation in the Bible**

Jesus faced temptation in the wilderness and resisted by quoting scripture. This shows the importance of relying on God's word to resist temptation.

**3. What are some common challenges Christian students face on college campuses?**

Christian students often face unique challenges on college campuses. These challenges stem from various factors, including the secular environment, peer pressure, and others.

1. **Secular Environment:** Many college campuses have a predominantly secular atmosphere, which can present challenges to maintaining a strong Christian identity in the midst of diverse beliefs and worldviews.
2. **Peer Pressure:** Students may encounter peer pressure to conform to behaviors or attitudes inconsistent with their Christian beliefs, such as partying, substance use, or engaging in activities contrary to their faith.
3. **Intellectual Challenges:** Exposure to different philosophies and worldviews in academic settings can lead to intellectual challenges to Christian beliefs. Students may need to navigate discussions and defend their faith in a rational and informed manner.
4. **Time Management:** The demands of academic life, extracurricular activities, and social commitments can make it challenging for students to prioritize their faith, attend church services, or engage in spiritual practices consistently.
5. **Isolation:** Depending on the campus culture, Christian students might feel isolated or marginalized for their beliefs. This sense of isolation can make it difficult to find like-minded communities and support.
6. **Moral and Ethical Dilemmas:** Students may encounter situations that challenge their moral and ethical principles, requiring them to make difficult decisions that align with their Christian values.
7. **Cultural and Moral Relativism:** A prevailing attitude of cultural and moral relativism can create an environment where absolute truths are questioned. This can be challenging for Christian students who adhere to a belief in absolute moral standards.

Understanding these challenges is the first step towards finding effective solutions and ensuring a fulfilling and enriching college experience for Christian students.

**4.What are some common temptations Christians face?**

Christians often face trials and temptations that test their faith and moral compass. These challenges range from ethical dilemmas and materialistic desires to personal pride.

1. **Moral and Ethical Temptations:** Christians may grapple with temptations to compromise their moral and ethical principles, especially in situations where societal norms conflict with biblical teachings.
2. **Materialism and Greed:** The desire for wealth, possessions, or success can be a temptation that challenges Christians to prioritize material gain over spiritual values.
3. **Sexual Temptations:** Maintaining purity and adhering to biblical standards in the realm of sexuality can be a significant challenge, particularly in a culture that often promotes casual relationships and immorality.
4. **Pride and Ego:** Christians may struggle with the temptation of pride, placing their

own desires or achievements above God's will and seeking validation from others rather than God.

5. **Anger and Unforgiveness:** The Bible encourages forgiveness, but Christians may face temptations to hold onto grudges, harbor anger, or seek revenge in response to personal offenses.
6. **Lack of Trust in God:** Temptations to rely on one's abilities, resources, or human wisdom instead of trusting in God's guidance and provision can be a common challenge.
7. **Peer pressure and conformity:** The pressure to conform to worldly standards or compromise Christian convictions in social or professional settings can be a recurring temptation.
8. **Idolatry:** Placing anything or anyone above God can be a subtle temptation, whether it be career, relationships, or personal ambitions.

In navigating these temptations, it's crucial to remember the core Christian values of faith, humility, and forgiveness.

### 5.How can Christian students overcome temptation?

As a Christian student, it can be challenging, especially when faced with temptation. Here are some strategies to help you stand your ground:

1. **Know Scripture:** Familiarize yourself with the Bible and memorize verses that address specific temptations. Use God's Word as a source of guidance and strength when facing challenges
2. **Prayer:** Develop a consistent and sincere prayer life. Seek God's help, wisdom, and strength in resisting temptations. Praying regularly keeps you connected to God and reinforces your dependence on Him
3. **Fellowship:** Surround yourself with other believers who share your values. Engaging in a supportive Christian community provides encouragement and reinforcement against temptations.
4. **Fleeing from Temptation:** The Bible advises fleeing from situations or circumstances that may lead to temptation. Joseph's response to Potiphar's wife.
5. **Reliance on God's Strength:** Acknowledging personal weakness and relying on God's strength is essential. The Bible teaches that God provides a way out of every temptation and that believers can lean on His power (1 Cor 10:13).
6. **Accountability:** Share your struggles with a trustworthy friend, mentor, or fellow believer. Establishing accountability helps you stay on track, receive support, and encourage transparency in your journey.
7. **Avoid Trigger Situations:** Identify environments or situations that trigger temptations and take proactive steps to avoid them. This could involve making conscious choices about the media you consume, the places you go, or the company you keep.
8. **Set Boundaries:** Establish clear boundaries in various aspects of your life, such as relationships, entertainment, and work. Boundaries help protect you from situations that may lead to temptation.
9. **Practice self-discipline:** Develop self-discipline in your daily life. Small acts of discipline in areas like time management, habits, and decision-making can strengthen your ability to resist larger temptations.
10. **Focus on the positive:** Instead of dwelling on what you're trying to avoid, concentrate on positive actions and habits. Redirect your energy toward activities that align with your Christian values
11. **Renew Your Mind:** Regularly renew your mind through meditation on scripture and positive, uplifting thoughts. Transforming your thought patterns can positively impact your behaviors and responses to temptations.
12. **Seek Professional Help if Needed:** If a particular temptation becomes overwhelming, consider seeking guidance from a pastor, counselor, or another professional who can provide specialized support.

Remember, overcoming temptation is a journey. Stay committed, lean on your faith, and you'll emerge victorious.

**- Ram Babu,**
**BHEL Zone, Hyderabad**

ప్రియమైన యుఇయస్ఐ-టియస్ కుటుంబ సభ్యులకు ప్రభుక్రీస్తు నామంలో శుభములు.

"ఆయన కాలములను సమయములను మార్చువాడైయుండి, రాజులను త్రోసివేయుచు నియమించుచు ఉన్నవాడును, వివేకులకు వివేకమును జ్ఞానులకు జ్ఞానమును అనుగ్రహించువాడునైయున్నాడు. ఆయన మరుగుమాటలను మర్మములను బయలుపరచును, అంధకారములోని సంగతులు ఆయనకు తెలియును; వెలుగుయొక్క నివాసస్థలము ఆయనయొద్దనున్నది. మా పితరుల దేవా, నీవు వివేకమును బలమును నాకనుగ్రహించియున్నావు; మేమడిగిన యీ సంగతి ఇప్పుడు నాకు తెలియజేసియున్నావు గనుక నేను నిన్ను స్తుతించుచు ఘనపరచుచున్నాను; ఏలయనగా రాజుయొక్క సంగతి నీవే మాకు తెలియజేసితివని" దానియేలు మరల చెప్పెను (దానియేలు 2:21-23). దానియేలు ముందు రెండు గొప్ప సవాళ్లు ఉన్నవి. నెబుకద్నెజరు కల భావము, జ్ఞానుల ప్రాణాలు. దానియేలు ముందు ఉన్న గొప్ప సవాళ్లకు సమాధానం దేవుని మీద అతనికి ఉన్న గొప్ప విశ్వాసము. విశ్వాసము ప్రార్థనకు నడిపించింది. దానియేలు తన స్నేహితులతో కలసి ఐక్యంగా ప్రార్థన చేసాడు. సవాలు దేవునిని సందేహించడానికి కాక దేవుని చెంతకు నడిపించాలి. ఈ సవాలు వారి జీవితాలకు చివరిదా అనిపిస్తుంది. ఈ సవాలు విన్న తర్వాత దానియేలు కలత చెందలేదు, పారిపోలేదు కానీ జ్ఞానయుక్తముగా మనవిచేసెను, దేవుని వలన కటాక్షము పొందు నిమిత్తమై ఆయనను వేడుకొన్నాడు. దేవుడు దానియేలును వాడుకొన్నాడు, ఆ మర్మము దానియేలునకు బయలుపరచబడెను. ఈ సవాలును దేవుని నామ ఘనతకు, దానియేలు మరియు తన స్నేహితుల ఘనతకు దేవుడు వాడుకున్నాడు. జీవిత సవాళ్లు నిన్ను కలత పెడుతున్నాయా? అయిపోయింది, నాకు వేరే మార్గము లేదు అనుకొంటున్నావా? దేవునిని సంప్రదించు. నీ జీవితానికి మలుపు తెచ్చేదిగా సవాలను మార్చగలడు. దానియేలుకు దేవుని గొప్పతనము తెలుసు. మర్మము తెలిపిన దేవునిని స్తుతించాడు.

దేవుడు మనలను మెండుగా దీవించును గాక.

**స్తుతించండి**

1. స్టాఫ్‌కు సకాలంలో 100% జీతములు ఇవ్వగలిగిన దానిని బట్టి
2. చిల్డ్రన్ ఎడ్యుకేషన్ అలవెన్స్ చెల్లించగలిగిన దానిని బట్టి
3. స్టాఫ్ హెల్త్ ఇన్సూరెన్స్ చెల్లించగలిగిన దానిని బట్టి

ఇట్లు
క్రీస్తులో మీ సహోదరుడు
సురేష్ అర్జా

**ప్రార్థించండి**

1. ఫిబ్రవరి మాసంలో వచ్చిన లోటు మొత్తం రూ 1.55 లక్షలు తీర్చబడునట్లు
2. స్టడీ సెంటర్‌లో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు అవసరమైన రూ 1.4 లక్షల కొరకు
3. 2023-24 ఆర్థిక సంవత్సరాన్ని ఎలాంటి లోటు లేకుండా ముగించునట్లు
3. అన్ని ఇజియఫ్స్ తమ అకౌంట్స్‌ను జీరో బ్యాలెన్స్ చేసి రాష్ట్ర అవసరాల నిమిత్తం పంపులాగున

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs.11 Lacs. | | | |
|---|---|---|---|
| Feb-24 | | | |
| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
| General Contribution | 8,02,976.00 | Field Staff Salary | 4,28,059.62 |
| | - | Field Staff Reimbursement (HRA,MA,TA) | 1,71,709.00 |
| Deficit | 1,55,797.56 | Office Staff Salaries | 72,483.78 |
| | | Office Staff Reimbursement (HRA,MA,TA) | 26,944.00 |
| | | MUT | 3,200.00 |
| | | UESI | 25,000.00 |
| | | NEGF | 3,000.00 |
| | | Bihar State Support | 16,000.00 |
| | | Jharkhand State Support | 8,000.00 |
| | | Panjab State Support | 10,000.00 |
| | | Staff Health Insurance | 68,001.00 |
| | | Gratuity Fund | 19,333.00 |
| | | Subsidy to VV | 10,000.00 |
| | | Children Education Allowance Phase -2 | 36,000.00 |
| | | Repairs & Maintenance | 61,043.16 |
| Total | 9,58,773.56 | Total | 9,58,773.56 |
| OTHER FUNDS | | | |
| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
| UESI (Support from EGF's) | 2,20,900.00 | UESI | 2,20,900.00 |

# ఓ... స్త్రీ
# నీవెంత ధన్యురాలవు!



దేవుని పోలికలో సృజించబడిన
ప్రత్యేక సామర్థ్యానివి!
ఆయన ప్రణాళికలో ఉద్దేశించబడిన
మహా సంకల్పానివి!

గృహాన్ని కట్టి
సమాజాన్ని ప్రభావితం చేసే
బలమైన సాధనానివి!
దైవిక పరిమళాలతో
నీవు నిర్వర్తించే బాధ్యతలు
ముత్యం కంటే అమూల్యమైనవి!

నిన్ను నీవు పరిమితం చేసుకోక
విశ్వాస కవచంతో ఎగిరి
ఆత్మీయ శిఖరాలను అధిరోహిస్తూ
ప్రతిభా సామర్థ్యాలను చాటే
ప్రజ్ఞాశాలివి!

దైవోద్దేశాలే లక్ష్య సాధనాలై
మహోన్నతుని మహిమపరిచేలా
నీతిరాజ్య విస్తరణలో సాగిపోయే
ఓ...స్త్రీ
నీవెంత ధన్యురాలవు!

- ఎస్. ఈశ్వర్
ఆర్కిటెక్ట్, మెహదీపట్నం

Edited Printed and Published by Mr. Dasari Rajesh for UESI Publication Trust, Telangana Branch
H. No: 6 - 68/36, Jangampet Village, Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Printed at SRI RR Offset printers, Azamabad, Hyderabad.
(For Private Circulation) Only)